శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

దూరదృష్టి ఉంటే
అభివృద్ధి ఆలస్యమైనా ఆగదు

- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త-వైద్యం దూరదృష్టి ఉంటే అభివృద్ధి ఆలస్యమైనా ఆగదు అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. 2013లో అప్పటి ఆర్థిక మంత్రిగా ఆనం రామనారాయణరెడ్డి రూపుదిద్దిన ప్రతిపాదనలు.. నేడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఆమోదం పొందడం, ఆయన ముందు చూపుకు నిలువెత్తు నిదర్శనం. 16 ఏళ్ల నిరీక్షణకు ముగింపు. ఏఎస్ పేట మండల సాగునీటి రంగానికి కొత్త యుగానికి శ్రీకారం ఆర్ఆర్ఆర్ పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రూ.3.87 కోట్ల నిధులు మంజూరు కావడం ద్వారా ఆ ప్రాంత రైతాంగానికి స్థిమైన సాగునీటి భరోసా లభించనుంది. రైతు సంక్షేమానికి ఇచ్చిన హామీకి నెరవేర్పు ఆనం గారి దూరదృష్టికి వ్యవసాయాభివృద్ధికి కొత్త దిశ. రైతు బలపడితేనే మన ప్రాంతం బలపడుతుంది అన్న నమ్మకంతో ఆనం ఆలోచనలు నేడు వాస్తవ రూపం దాల్చుతున్నాయి. 16 ఏళ్ల తర్వాత ఏఎస్ పేటకు సాగునీటి శుభవార్త.. ఆర్ఆర్ఆర్ ద్వారా రూ.3.84 కోట్ల వ్యయంతో 13 చెఱువుల పునరుద్ధరణకు పనులకు జీఓఆర్టీ నెంబరు 174 తేదీ 1.4.2026 ద్వారా ప్రభుత్వం ఆమోదం. కొండమీద కొండూరు ట్యాంకు రూ.1.250లక్షలు, చౌట భీమవం ట్యాంకు రూ.23 లక్షలు, గుంపర్లపాడు ట్యాంకు రూ.16 లక్షలు, తెల్లపాడు ట్యాంకు రూ.14లక్షలు, జమ్మవరం ట్యాంకు రూ.21 లక్షలు, శ్రీకొలను ట్యాంకు రూ.29లక్షలు, చిన్న అబ్బీపురం ట్యాంకు రూ.22.50లక్షలు, కుప్పూరుపాడు ట్యాంకు రూ.31.50లక్షలు, రాజవోలు ట్యాంకు రూ.37లక్షలు, పందిపాడు ట్యాంకు రూ.33.50 లక్షల, గుడిపాడు ట్యాంకు రూ.68.50లక్షలు.. ఈ పనుల ద్వారా స్థానిక రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడటమే కాకుండా భూగర్భ జల మట్టం పెరగడానికి దోహదపడుతుందని ప్రభుత్వం పేర్కొంది.

మత్స్యకారులకు ఎల్లవేళలా అండగా ఉంటా ఎమ్మెల్యే

దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి

కావలి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీకి మత్స్యకారులకు విడదీయరాని బంధం ఉందని వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాల యంలో శనివారం ఏర్పాటు చేసిన మిడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మత్స్య కారులకు అన్యాయం జరిగితే సహించబోమని స్పష్టం చేశారు. గత నెల 17న రాత్రికి రాత్రే బోట్లను తరలించారని పాండిచ్చేరి ప్రాంతం నుంచి బోట్లు సంచారం అధికమవుతోందని తెలిపారు. దీంతో మత్స్య కారులు తీవ్ర ఇబ్బందులు ఎదర్కొంటున్నారని వారి బాధను ప్రభుత్వం గమనిస్తోందని తెలిపారు. వీరి రక్షణ కోసం 23కిలోమీటర్ల పరిధిలని దాటి బోట్ల రాకపోకలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే మూడు స్పీడ్‌బోట్లతో గస్తీ నిర్వహిస్తున్నామని తెలిపారు. త్వరలో సిఎం చంద్రబాబునాయుడు నాలుగు బోట్లును అందుబాటులోకి తీసుకురానున్నారని వెల్లడించారు. ఈనెల 15నుంచి వేట విరామ సమయం అయినందున 20వేల రుపాయలు ఆర్థికసాయం అందించనున్నట్లు తెలిపారు. సుమారు 290కోట్లతో జువ్వలదిన్నె షిపింగ్‌హార్బర్ అభివృద్ధి జరిగిందని ఆధునిక మౌళిక వసతులన్నీ ఏర్పాటు అయిన 1250చేపల బోట్లను సురక్షితంగా నిలుపుకవచ్చును అన్నారు. ప్రతి ఏటా 41వేల టన్నుల చేపలు దిగుబడి చేసే అవకాశం ఉందన్నారు. హర్బర్‌లో ప్రస్తుతం 11బోట్లు పనిచేస్తుండగా రాబోయే రోజుల్లో మరో 40బోట్లును ప్రభుత్వం అందించనుందని తెలిపారు.గత ప్రభుత్వం మత్స్య కారులపై దుష్ప్రచారం చేస్తోందని అలాంటి ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బోట్లు కొనుకొనేందుకు సబ్సిడీ ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నాయని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. బోగోలు మండలం తాడిచెటలపాలెం తీర ప్రాంతం అభివృద్ధికి రూ.2కోట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. అంతర్‌రాష్ట్ర సభ్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో అమరావతి రాజధాని కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. అమరాతిని సాధించడంలో ప్రదాని మోదీ, సిఎం చంద్రబాబునాయుడు పాత్రకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఆవుల రామక్రిష్ణ, సోమశిల మాజీ ఛైర్మెన్ కల్లగుంట మదుబాబునాయుడు, టిడిపి నాయకులు, దావులూరి దేవకుమార్, మత్స్యకార నాయకులు చెచంగారి శ్రీనివాసులు, వాయిల కనకయ్య, కాటం గిరి పోలయ్య, యల్లంగారి తాతయ్య, చిట్టిబాబు, రాము పాల్గొన్నారు.

శివాలయ విషయమై మరోసారి కలుద్దాం

ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల

కలిగిరి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : కలిగిరి శివాలయం విషయమై మరోసారి కలుద్దామని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. ఎమ్మెల్యే శనివారం కలిగిరి శివాలయంకు విచ్చేసిన సందర్భంగా ఆలయ పండితులు, పెద్దలు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయనిర్మాణ విషయంపై పెద్దలు చర్చించారు. ఎమ్మెల్యే దేవాలయ నిర్మాణ అధికారులు ఎండోమెంట్ అధికారులు గ్రామ పెద్దలతో కలసి శివాలయ పరిసరాలను పరిశీలించి శివాలయం పక్కనే ఉన్న రోడ్లు వ్యతాయసాలను పరిశీలించారు. నిరామణ సాధ్యసాధ్యాలపై అధికారులతో మాట్లాడి సోమవారం నాటిని పరిష్కారాన్ని కనుగొనాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయన శివాలయంపై మరోసారి కలసి చర్చిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, దేవాలయ నిర్మాణ శిల్పులు, గ్రామ పెద్దలు, మండల తహశీల్దార్ గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం కావలికి చెందిన వృద్దురాలు జాతీయస్తాయిలో పరుగు పందెంలో సాధించిన మెడల్స్‌ను ఎమ్మెల్యేకు చూపించగా ఎమ్మెల్యే సంతోషించి ఆమెను అభినందించారు.

మధ్యాహ్నం భోజనం పరిశీలన

పిల్లలకు అన్నం తినిపిస్తున్న మేయర్ సుజాత

నెల్లూరు కార్పోరేషన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ దేవరకొండ సుజాత అశోక్ ,కమిషనర్ వై.ఓ.నందన్‌లు స్తానిక విఆర్ మున్సిపల్ పాఠశాలల ను శనివారం సందర్శించా రు. పాఠశాల విద్యార్థులకు అందిసుతన్న మధ్యాహ్నంభోజనాన్ని స్వయంగా మేయర్, కమిషనర్‌లు తిని చూసి ఆహార నాణ్యతను పరీక్షించారు. మేయర్ చిన్నారులకు స్వహస్థాలతో భోజనం తినిపించారు. నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాకాధికారి డాక్టర్ దినేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బర్తడే పురస్కరించుకొని

- 6వతేది నుండి క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభం

బుచ్చి ఏప్రిల్ 4 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం దామరమడుగు గ్రామంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బర్తడే పురస్కరించు కొని 6వ తేది నుండి విపిఆర్ పౌండేషన్ ద్వారాఈ క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నట్లు రూరల్ అద్యక్షులు జెజవాడ జగదీష్ తెలిపారు. డాక్టర్ అర్జున్‌రెడ్డి యూత్ ఆద్వర్యంలో 6 నుండి ఏప్రిల్ 19 వతేది ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బర్తడే వరకు ఈ పోటీలు నిర్వహిస్నునట్లు ఆయన తెలిపారు. 6 వ తేది నుండి 19 వ తేది వరకు పార్లమెంట్ స్దాయిలో ఈ పోటీలు జరుగుతాయని చెప్పారు. కరపత్రాలు విడుదల చేశారు. పార్లమెంట్ స్దాయిలో ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గోనాలని ఆయన పిలుపునిచ్చారు. ఎటువంటి రుసుం లేదని అన్నారు. క్రీడాకారులకు అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి లక్షరూపాయాలు, రెండో వ బహుమతి 75 వేలు, మూడవ బహుమతి 50 వేలు, నాలుగో బహుమతి 25 వేలు, బెస్టె బ్యాట్స్ మోన్‌కి 10 వేలు, బెస్టు బౌలర్‌కి 10 వేలు బహుమతులు ఉంటాయని ఆయన తెలిపారు.ఈ క్రీడలకు సహకరించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి, డాక్టర్ అర్జున్‌రెడ్డికి వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

❖ బుచ్చిరెడ్డిపాళెం రూరల్ అద్యక్షులు బెజవాడ జగదీష్, దామరమడుగు టిడిపి పార్టీ అద్యక్షులు కోర్నా శేషుకుమార్, మట్టిపల్లి చంద్రమోహన్, ఓజిలి బాస్కర్, భరత్, మౌళి, గోళ్ళ సుమంత్, చింత సుకుమార్, సాయితేజ, సాయి జయంత్,కదరు చంద్రారెడ్డి, అన్నాబత్తిన మురళీ, గౌస్‌బాషా పాల్గోన్నారు.

మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడటంలో రాజీ లేదు

- అక్రమ వేట నిరోధానికి పటిష్ట చర్యలు
-సీఎం చంద్రబాబునాయుడి ఆదేశాలతో కార్యచరణ చేపట్టిన అధికారులు
- సముద్రంలో గస్తీకి నాలుగు హైస్పీడ్ బోట్ల కొనుగోలుకు ఆదేశం
- నేలటూరు ఫిషింగ్ జెట్టి పనులు పూర్తిచేయడంతో పాటు పులికాట్‌లో పూడిక తీత చర్యలు
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నెల్లూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త-వైద్యం మన తీర ప్రాంతంలో అక్రమ వేటను నిరోధించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంది. తమిళనాడు,పుదుచ్చేరి, కారైకల్‌బోట్లను అరికట్టి మన మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడే విషయంలోప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని సర్వేపల్లి ఎమ్మెల్యేసోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మత్స్యకారులకు అండగా నిలవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మంత్రి కొల్లు రవీంద్రతో పాటు మనజిల్లా మంత్రులు, ప్రజా ప్రతినిధులు , అధికారుల ద్వారా అన్ని విషయాలు తెలుసుకున్నారు. ఇటీవలప్రత్యేక అసెంబ్లీ సమావేశం ముగిశాక నేను కూడా సీఎం చంద్రబాబు నాయుడిని కలిసి మత్స్యకారుల సమస్యలనువివరించాను. నేను ఇచ్చిన లేఖను సీఎంఓ అధికారి రాజమౌళికి ఇచ్చి అందులోని అంశాలను ప్రత్యేకంగా తీసుకోవాలని సూచించారు. మత్స్యశాఖ కమీషనర్ కలెక్టర్, పోలీసు అధికారులతోప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారు. తమిళనాడు,పుదుచ్చేరి అధికారులతో 10 రోజులగా మన మత్స్యశాఖ అధికారులు చర్చలు జరుపుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించివేట సాగించే వారి విషయంలోకఠినంగా వ్యవహారిస్తామని స్పష్టం చేశారు. జువ్వలదిన్నెనుంచి తీసుకెళ్లిన నాలుగు బోట్లనుపుదుచ్చేరిలో అధికారులు సీజ్ చేశారు. మార్చి 24న తమిళనాడు ప్రభుత్వం అక్కడి మత్స్యకారులకుఅవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఆంధ్రా జిల్లాల్లోకి వెళ్లవద్దనిహెచ్చరించింది. గతంలో శ్రీలంకవద్ద తరచూసమస్యలు వస్తున్నక్రమంలో కేంద్ర ప్రభుత్వం రూ.400 కోట్ల ప్రత్యేకప్యాకేజీతో ట్యూనా లాంగ్ లైన్ వేటనుప్రత్సోహించింది. ఆ ప్యాకేజీ ద్వారా పొందిన బోట్లతో తమిళనాడు,పుదుచ్చేరి మత్స్యకారులు ఆంధ్ర ఆతీరంలోకివచ్చి విధ్వంసకర వేట సాగిస్తున్నారు. అక్రమ వేట నిరోధానికి సీఎం చంద్రబాబునాయుడు సూచనలతో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నాలుగు హైస్పీడ్ డీస్ సీ బోట్లతో గస్తీ నిర్వహించాలనినిర్ణయించారు. తిరుపతి జిల్లా పరిధిలో ఒక హైస్పీడ్ స్టీల్ బోట్, నెల్లూరు పరిధిలో ఒక స్టీల్ బోటు, మరోఎఫ్ఆర్‌పీ బోటు, బాపట్ల పరిధిలో మరో ఎఫ్ఆర్‌పీ బోటు కొనుగోలుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. జువ్వలదిన్నె హోర్బర్‌ను మత్స్యకారులే వాడుకుంటారు. సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ కంపెనీ వారికి అత్యాధునికటెక్నాలజీని అందించడంలో సాయంగా మాత్రమే ఉంటుంది. 164గ్రామాల మత్స్యకారుల ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. మత్స్యకారులకు మాకు మొదటి నుంచి ప్రత్యేక అనుబంధం ఉంది. కూటమి ప్రభుత్వం రాగానేమత్స్యకారుల వేట విరామ భృతిని రూ.10 వేల నుంచి రూ.20వేలకుపెంచామన్నారు. మత్స్యకారులువేట కోసం డీపీసీ బోటు కొనుగోలు చేయదలిస్తే మేం అండగా ఉంటాం. ప్రభుత్వం ఇచ్చే 40 శాతం సబ్సిడీకిఅదనంగా సీఎస్ఆర్ నిధులతోమరో 20 శాతం సబ్సిడీఇచ్చేందుకు చర్యలు చేపట్టాం. మత్స్యకారులకు ఏసమస్యవచ్చినా పరిష్కరించేందుకు సీఎం చంద్రబాబు ఎప్పుడు సిద్దంగా ఉంటారన్నారు.

మంత్రి నారాయణ మార్గదర్శకత్వంలో నెల్లూరు ప్రగతి పథం

- 42వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన తాళ్ళపాక అనురాధ
- గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్

నెల్లూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త- వైద్యం నెల్లూరు నగరాభివృద్ధిపై మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఆయన ఆదేశాల మేరకు 42వ డివిజన్ పరిధిలోని మన్సూర్ నగర్ ప్రాంతంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ పర్యటించి, సుమాఉ 33 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో భారీ వర్షాల సమయంలో ప్రజల కష్టాలను స్వయంగా చూసి నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మూడు రోజుల పాటు ఇక్కడే ఉండి సహాయక చర్యలు పర్యవేక్షించారని గుర్తు చేస్తూ, అదే స్పూర్తితో నేడు మంత్రి నారాయణ కోట్లాది రూపాయలతో నగరాన్ని తీర్చిదిద్దుతున్నాని తెలిపాఉ. గత ఐదేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి అసమర్ధ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, జగన్ ప్రభుత్వం నెల్లూరును విస్మరించడం వల్లే డ్రైనేజీ వ్యవస్థ ధ్వంసమైందని ఆమె మండిపడ్డారు. దశాబ్దాల పూడికను, ఆక్రమణలను తొలగిస్తూ భవిష్యత్తులో వర్షపు నీరు ఇళ్లల్లోకి రాకుండా శాశ్వత పరిష్కారం చూపుతున్నామని, నగరంబాగుండాలనే ఉద్దేశంతో అభివృద్ది పనులకు ప్రజలందరూ స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. మాయమాటలు చెప్పే నాయకులను నమ్మకుండా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న మంత్రి నారాయణ నాయకత్వానికి అండగా నిలవాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

కమనీయంగా శ్రీ చెన్నకేశవుని కళ్యాణం

వింజమూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త వింజమూరులోని ఎర్రబెల్లిపాలెం లో వేంచేసి ఉన్న శ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా శనివారం తెల్లవారుజామున వారి కళ్యాణం కమనీయంగా జరిగింది. ఈ కళ్యాణం భక్తికి ఆధ్యాత్మికతకు, తత్వానికి ప్రత్యేకగా భావిస్తారు. శ్రీదేవి భూదేవి వివాహం ప్రకృతి, పురుషుని కలయికగా భావిస్తారు. ఈ కళ్యాణం జగత్తు సృష్టి స్థితిలయలకు సంకేతంగా భక్తులు ఈ కళ్యాణాన్ని వీక్షించడం వలన సకల పాపాలు తొలగి శుభ ఫలితాలు పలుకుతాయని నమ్ముతారు. స్వామివారి కళ్యాణం సాంప్రదాయబద్ధమైన తెలుగు వివాహ వేడుకగా వేద మంత్రాలు బాజాభజంత్రీలు హారతులు తలంబ్రాలు వంటి ఆచాాలు మన సంప్రదాయాలు ప్రతిబింబించేలా జరుగుతున్నా యని భక్తుల ప్రగాఢ నమ్మకం ఈ కళ్యాణంలో మనిషి జీవితంలోని ధర్మము ప్రేమ కర్తవబోతులకు ప్రత్యేకగా నిలుస్తున్న అభిప్రాయం ధర్మం, ప్రేమ, కర్తవతలతో నిండి ఉంటుందని దేవుని వివాహం ద్వారా దైవంతో ఏకత్వం అనే భావన కలుగుతుందని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. భక్తులు, భగవంతుని మధ్య సంబంధాన్ని బలపరిచేందుకు ఈ కళ్యాణ వేడుక ఘనంగా నిర్వహించబడుతుందని తెలిపారు. కళ్యాణంలో పాల్గొనే భక్తులతో భక్తి విశ్వాసం ఆత్మ శాంతి మొరుగుపడుతుందని వివాహం కాని వారికిమంచి వరుడు వధువు లభిస్తారని విశ్వాసం శ్రీ చెన్నకేశవస్వామి కళ్యాణం కేవలం ఆచారం కాకుండా ఆధ్యాత్మిక సామాజిక సాంస్కృతిక తాత్వీక అంశాల సమ్మిళితంగా మన జీవన విధానాన్ని ప్రభావితం చేసే గొప్ప సంప్రదాయ వేడుకగా చెప్పవచ్చు. అందులో భాగంగానే స్వామివారి కళ్యాణోత్స వం కన్నుల పండుగ జరిగింది. ఎర్రబల్లి పాలెం భక్తులకు స్వామివారి కార్యక్రమానికి అవసరమైన పూజా సామాగ్రిని అందజేశారు. ఉభయకర్తల తెచ్చిన పూజా సామాగ్రితో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు కార్యక్రమాలు జరిపించారు. స్వామివారిని అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి గజ వాహనంపై ఊరేగుతూకళ్యాణ మండపానికిచేరుకున్నారు. పెద్దఎత్తున బాణసంచా పేల్చి మంగళ వాయిద్యాలతోబాజభజంత్రీలతోస్వామి వారుదేవేరులుకళ్యాణ వేదిక చేరారు. అర్చకులు వేద పండితులస్వామివారి కళ్యాణతంతును గణపం ప్రతాపరెడ్డి మౌనిక దంపతులు సాంప్రదాయబద్ధంగా శాస్త్రబద్ధంగా జరిపించారు. కళ్యాణ ఘట్టంలో ప్రధానమైన గుణజీరకార్యక్రమాన్ని ఎంతోగొప్పగా జరిపించారు. తర్వాత స్వామివారి చేతమంగళ సూత్రాన్ని ధరింపచేశారు. అనంతరం ముత్యాల తలంబ్రాలనుపోయించారు. వేలాది మంది భక్తులు స్వామివారికళ్యాణ ఉత్స వాన్ని కనులారాతిలకించి తీర్ధప్రసాదములను స్వీకరించి పునీతులయ్యారు. ఉభయ కర్తలుగణపం వెంకట రమణారెడ్డి గణపం సుదర్శన్ రెడ్డిలు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండి శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

సోమశిల నీటిమట్టం



అనంతసాగరం, మార్చి 4, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శనివారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 59.818టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 350, పెన్నా డెల్టా 500 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.985 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

వివాహేతర సంబంధమే ప్రాణాలు తీసింది

- జంట హత్యల కేసు ఛేధన - ఐదుగురు నిందితులు అరెస్ట్

నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: జిల్లాలోని కొడవలూరు మండలంలో సంచలనం సృష్టించిన జంట హత్యల కేసును పోలీసులు వారం రోజుల్లోనే ఛేదించారు. వివాహేతర సంబంధం, పాత కక్షల నేపథ్యంలోనే ఈ దారుణం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను నెల్లూరు రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

- ఏం జరిగిందంటే? గత నెల మార్చి 29వ తేదీ రాత్రి, దగదర్తి మండలం పెద్ద పుత్తేడు గ్రామానికి చెందిన కుందుర్తి వెంకటేష్ (29), బుచ్చిరెడ్డిపాలెం మండలం కాగులపాడుకు చెందిన కొప్పాల బాల అంకయ్య (25) బైకుపై నార్త్ రాజుపాలెం నుంచి డీజిల్ తీసుకుని వస్తుండగా, గండవరం గ్రామ శివార్లలో నిందితులు కాపుకాశారు. పాత కక్షలను మనసులో పెట్టుకున్న నిందితులు, మృతులను అడ్డగించి ఇనుప రాడ్లు, కత్తుల తో విచక్షణారహితంగా దాడి చేశారు. తీవ్ర రక్తగాయాలైన వారిద్దరూ అక్కడికక్కడే మృతి చెందగా, ఆధారా లు దొరక్కుండా మృతదేహాలను రోడ్డు పక్కన ఉన్న చెట్ల పొదల్లో పడేసి నిందితులు పరారయ్యారు.

- చాలెంజ్‌గా తీసుకున్న పోలీస్ శాఖ ఈ కేసును చాలెంజ్‌గా తీసుకున్న పోలీసులు ఘటన జరిగిన వెంటనే జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సి.హెచ్.సౌజన్య, రూరల్ డిఎస్పీ జి. శ్రీనివాసరావు పర్యవేక్షణలో సి.ఐలు, ఎస్.ఐలు, క్లూస్ టీమ్, ఐటీ కోర్ టీమ్ సభ్యులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం ముత్తుకూరు మండలం, మల్లూరు గ్రామంలోని ఒక బంధువు ఇంట్లో తలదాచుకున్న నిందితులను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.

అరెస్టయిన వారిలో పెద పుత్తెడు గ్రామానికి చెందిన బత్తల ప్రశాంత్ కుమార్, బత్తల కళ్యాణ్ కుమార్, బత్తల విజయ్ భాస్కర్, బత్తల సాయి ప్రకాష్, బత్తల శీనయ్య ఉన్నారు. వారి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన రెండు స్టీల్ పైపు రాడ్లు, ఒక మొద్దు కత్తి, రెండు హీరో గ్లామర్ మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, రౌడీయిజం చేసినా ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు. వారం రోజుల్లో కేసు చేదించడంలో ప్రతిభ కనపరిచిన పోలీసులకు ఆమె అభినందనలు తెలిపారు. కేసును అత్యంత వేగంగా, చాకచక్యంగా ఛేదించిన కొడవలూరు సి.ఐ. దుర్గా ప్రసాద్, కొడవలూరు ఎస్.ఐ. కోటిరెడ్డి, విడవలూరు ఎస్.ఐ. నరేష్, వారి సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, రివార్డులను అందజేశారు.

కోట ముస్లీం సన్మాన వాటిక కు నిధులు మంజారు చేయండి

ఎంపి బీద మస్తాన్‌రావుకు జలీల్ వినతి

కోట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావుకు తెలుగుదేశం పార్టీ మైనార్టీసెల్ అధ్యక్షులు షెక్ .జలీల్ హ్మద్ కోటలో ముస్లీం సశ్మాన వాటికికు నిధులు మంజారు చేయాలని వినతి పత్రం అందచేశారు. శనివారం గూడూరు కు బీదమస్తాన్‌రావు విచ్చేసి సందర్భంగా స్దానిక శాసన సభ్యులు డాక్టర్,పాశిం సునిల్ కుమార్ ఆధ్వర్యంలో బీదామస్తాన్‌రావును మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు పుష్ప గుచ్చాన్ని అందచేశారు. శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కోటలో ముస్లీం సశ్మాన వాటికి ఎంపి కోటాలో నిధులు మంజారు చేయాలని జలీల్ ఆహ్మద్ కోరారు.

మస్తాన్‌రావు మాట్లాడుతూ తాను గతంలోని 2018 సంవత్సరంలో కోటలో ముస్లీం సన్మాన వాటికి శంఖు స్దాపన కూడా చేయడం జరిగిందని గుర్తు చేశారు.అయితే అనంతరం 2019లో వైకాపా ప్రభుత్వం రావడంతో ఆనిధులను రద్దు చేశారని మస్తానరావు గుర్తు చేశారు ప్రస్తుతం కోటలో ముస్లీం సన్మాన వాటికి నిధులు మంజారు చేయాలని జలీల్‌ఆహ్మద్ కోరారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించారని జలీల్ ఆహ్మద్ చెప్పారు.

కోనలో వైభవంగా నృసింహుని స్వర్ణ గరుడోత్సవ సేవ

రాపూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి శనివారం స్వర్ణ గరుడోత్స వ సేవ నిర్వహించారు. స్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా తెల్లవారుజామున స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, చందనాలంకారం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు స్వామి వారికి శాంతి హోమం నిర్వహించిన అనంతరం స్వామి వారి నిత్యకళ్యాణం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి అత్యంత ప్రీతిప్రాతమైన స్వర్ణ గరుడవాహనంపై శ్రీవారిని వుంచి స్వామివారికి క్షేత్రోత్స వం అత్యంత వైభవంగా నిర్వహించారు.మంగళవాయిద్యాలు, గిరిజన వాయిద్యాల మద్య నిర్వహించిన స్వామివారి స్వర్ణ గరుడవాహన క్షేత్రోత్స వంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావల్సి న భోజన,వసతి ఏర్పాట్లును ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పర్యవేక్షణలో ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహ, వెంకటసుబ్బయ్య, పెంచలస్వామి,హరిష్ ఇతర సిబ్బంది పర్యవేక్షించారు.స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి,పెంచల పెంచలయ్య స్వామి,ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి,అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

విమానాశ్రయం భూసేకరణ త్వరలోనే పూర్తి చేస్తాం

-1070ఎకరాలు ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట విమానాశ్రయ అభివృద్ధి సంస్థకు అప్పగింత
-న్యాయ స్థానంలో నడుస్తున్నకేవలం 32

దగదర్తి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త దగదర్తి మండలం దామవరం కేకే గుంట గ్రామాలలో ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయంనిర్మాణం సంబంధించి భూసేకరణపనులు త్వరలోనేపూర్తి చేయనున్నట్లు కావలి ఆర్డీవో ఎలీషా పేర్కొన్నారు. ఇప్పటికే 1070 ఎకరాల భూమిని రాష్ట్ర విమానాశ్రయ అభివృద్ధి సంస్థకుఅప్పగిం చినట్లు తెలిపిన ఆయన 711 ఎకరాలు భూసేకరణ ఇంకా మిగిలి ఉన్నట్లుపేర్కొన్నారు. 1371.75 ఎకరాలలో నిర్మిస్తున్న విమానాశ్రయ నిర్మాణం కొరకు ఇప్పటికే 660 ఎకరాల భూమికినష్టపరిహారం చెల్లించినట్లుపేర్కొన్నారు. సర్వే నంబర్ వన్ బైవన్ దామవరం సంబంధించి ఇటీవల వరకు పరిహారం పంపిణీకి సంబంధించి న్యాయాస్థనంలో కేసునడుస్తుండేదని ప్రస్తుతం అది కూడా కొలిక్కి వచ్చినట్లు పేర్కొన్నారు. సర్వే నెంబర్ 238 నుంచి 259 వరకు దామవరం గ్రామానికి సంబంధించి భూమిపై హక్కుల గురించి గ్రామస్తులకు, పట్టాదారులకు మధ్య వివాదం నడుస్తుండేదని అది కూడా ఇటీవల పరిష్కారమైనట్లు పేర్కొన్నారు. తహసీల్దార్‌కార్యాలయంలో పెండింగ్లో ఉన్నజెన్యూన్ సర్టిఫికేట్లను వీలైనంత త్వరగా పరిష్కరించేలా సిబ్బందిని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఒకేభూమికి పలువురు నష్టపరిహారం కోరుతూఉండడం కుటుంబంలో నలుగురు వారసులు ఉండగా ఒకరు మాత్రమే తనకొక్కరికే కావాలంటూ వివాదాల సృష్టిస్తుండడంతో భూసేకరణ సమస్య క్లిష్టంగా మారిందన్నారు. వీలైనంత వరకుపరిహారం అందించేటట్లు చూసిలేని పక్షంలోపరిహారాన్ని న్యాయ స్థానంలో జమ చేసి భూములను స్వాధీనం చేసుకుంటామన్నారు. 2009 సంవత్సరం నుండి నేటి వరకు కొనసాగుతున్నభూసేకరణ పక్రియత్వరలో నేపూర్తిచేసి విమానాశ్రయనిర్మాణాన్ని ప్రారంభించేందుకుగల అడ్డంకులనుతొలగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తహసీల్దార్ లాజరస్, డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మీ,సీనియర్ అసిస్టెంట్ శివ,మండల సర్వే రాబియాసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సెంటాన్స్ విద్యార్థునులు ఫ్లోర్‌బాల్‌లో జాతీయస్థాయికి ఎంపిక

కావలి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : 2025 డిసెంబర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఫ్లోర్‌బాల్ గేమ్‌లో జిల్లా నుంచి ప్రతిభ కనపరచి కావలి సెంటిన్స్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న ఇందమతి, షారోన్, వర్ష,హిందూ దీక్షితలు ఈనెల 2,3,4,5 తేదీల్లో మహారాష్ట్రలోని బల్లార్షాలోజరుగుతున్న సీనియర్ నేషనల్స్‌కు ఎంపిక అయినట్లు జిల్లా ఫ్లోర్‌బాల్ సెక్రటరీ తెలిపారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఈ క్రీడకుఎంపికైన విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. పిఈటి వన్‌కుమార్‌ని ప్రసంశించి మాట్లాడారు. రాబోయే రోజుల్లో సెంటాన్స్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, క్రీడలపట్ల ఆసక్తి, ఏకాగ్రతను పెంచి రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేఏ పాల్తో పోటీ ఎందుకు జగన్?

ప్రజలను అలరించేది ఒక్కరే చాలు!

నెల్లూరు రూరల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నేటి ఉదయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి వైసీపీకి భయం పట్టుకుందని, అందుకే జగన్ అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కేఏ పాల్ ఇప్పటికే ప్రజలకు వినోదం పంచుతున్నారని, ఆయనతో పోటీ పడాల్సిన అవసరం జగన్కు లేదని ఎద్దేవా చేశారు. రాజకీయ భవిష్యత్తుపై స్పష్టత లేకపోవడంతోనే జగన్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. మూడు రాజధానుల అంశంపై మాట్లాడిన ఎమ్మెల్యే, అధికారంలో ఉన్న సమయంలో అమరావతి విషయాన్ని పట్టించుకోని జగన్ ఇప్పుడు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అమరావతి కు చట్టబద్ధత కల్పించే విషయంలో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంట్లో మద్దతు తెలిపాయని, అయితే వైసీపీ మాత్రం దూరంగా నిలిచిందని పేర్కొన్నారు. రాష్ట్రం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా అమరావతికి మద్దతు పెరుగుతున్న నేపథ్యంలో మీడియాపై అవినీతి ఆరోపణలు చేయడం జగన్ తగదన్నారు. భారత జాతీయ మీడియాకు ప్రపంచవ్యాప్తంగా గౌరవం ఉందని, అలాంటి మీడియాను అవమానించే విధంగా మాట్లాడటం సరైంది కాదని విమర్శించారు. జగన్ వ్యాఖ్యలు ప్రజల్లో ఆయనపై నెగెటివ్ భావన కలిగిస్తాయని హెచ్చరించిన కోటంరెడ్డి, మీడియాను అవినీతిపరంగా చిత్రీకరించడం అత్యంత హీనమైన చర్య అని అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలపై రాష్ట్ర, జాతీయ మీడియా తప్పక స్పందించాలని డిమాండ్ చేశారు.

వన్ మంత్ వన్ విలేజ్‌ఫోర్ విజిట్‌కార్యక్రమం

ఉదయగిరి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : ఉదయగిరి మండల పరిధిలోని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకుఏడవ తేదీ అప్ప సముద్రం గ్రామం నందు వన్ మంత్ వన్‌విలేజ్ ఫోర్ విజిట్ కార్యక్రమం నిర్వహిస్తారని ఎంఈఓలు తోట శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూవన్ మంత్ వన్ విలేజ్ ఫోర్‌విజిట్ కార్యక్రమంలో నాలుగు మంగళవారాలు ఒక గ్రామాన్ని ఎంచుకుని గ్రామంలోని ప్రజల వద్ద నుంచి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాల తహసీల్దార్‌ఎల్ రామ్మోహన్ ఆదేశాల మేరకు తెలియజేయడమైందని ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు 15 శాఖలుపాల్గొంటారని ఆయన తెలిపారు. అప్ప సముద్రం గ్రామంలో మొదట విడత7వ తేదీ రెండో విడత 15వ తేదీ మూడోవిడత 21వ తేదీ,నాలుగో తేదీ28వ తేదీ ఆ గ్రామంలో సమస్యలు తీర్చాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్‌కార్యక్రమం మండల స్థాయి అధికారులు పాల్గొని గ్రామంలోనెలకొన్న పలు సమస్యలపరిష్కారవేదికసచివాలయంలో అర్జీలుస్వీకరించి పరిష్కార మార్గాలు చేయాలని తెలిపారు.

టీటీడీ చైర్మన్‌గా బి.ఆర్.నాయుడును కొనసాగించడం హేయమైన చర్య

గూడూరు, ఏఫ్రిల్ 4, ప్రభాతవార్త : బీఆర్. నాయుడును టీటీడీ చైర్మన్‌గా కొనసాగించడం హేయమైన చర్య అని ఎమ్మెల్సీ, వైసీపీ గూడూరు నియోజకవర్గ ఇంచార్జ్ మేరీగ మురళీధర్ అన్నారు. శనివారం గూడూరు సనత్ నగర్ వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు బాధ్యతలు తీసున్నప్పటి నుండి పవిత్ర పుణ్యక్షేత్రంలో నేరాలు, ఘోరాలు అధికమాయ్యాయన్నారు. చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా తొక్కిసలాటలో భక్తులు చనిపోవడం చూశామన్నారు. లడ్డూ విషయమై టీడీపీ నేతలు అనవసర గందరగోళం సృష్టించి అభాసుపాలయ్యారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఓ మహిళతో అసభ్య ప్రవర్తనతో మళ్ళీ వార్తల్లోకి ఎక్కారన్నారు. ఇన్ని జరుగుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి బీఆర్. నాయుడుపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. గతంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆరోపణలు వచ్చిన వెంటనే తొలగించిన విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్. నాయుడు అధికార అహంతో విర్ర వీగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే బీఆర్. నాయుడును సస్పెండ్ చేసి ముఖ్యమంత్రి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, మండల అధ్యక్షులు మల్లు విజయ్ కుమార్ రెడ్డి, కోట మండల అధ్యక్షులు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, వైసీపీ కోట మండలం సీనియర్ నాయకులు శశి రెడ్డి, గూడూరు టౌన్ ఉపాధ్యక్షులు సుభాన్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి షంషీర, జిల్లా ప్రచార కమిటీ సభ్యులు వేణు రెడ్డి, జిల్లా బూత్ కమిటీ సభ్యులు మనుబోలు రూపేష్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ ఐటీ విభాగ అధ్యక్షులు వెంకటరమణ, గూడూరు టౌన్ మహిళా అధ్యక్షులు సుజన రెడ్డి, కోట మండలం అధ్యక్షులు రేష్మ, చిల్లకూరు మండలం ముస్లిం మైనారిటీ అధ్యక్షులు ఇస్మాయిల్ భాష, సర్వేపల్లి శీనయ్య, జమల్ల వాసు, రఫీ, అన్నం మురళి, ఇసల్ల సురేష్, బొద్దు జయరామయ్య, బండి పెంచలయ్య, తదితర ముఖ్య నాయకులు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే



గూడూరు, ఏఫ్రిల్ 4, ప్రభాతవార్త : మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులకు అత్యాధునిక బొట్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తు ఒదన్నారు. దుగరాజపట్నం లో ఉన్న మూడు బొట్లు మరమ్మతులకు గురయ్యాయి అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం మత్స కారులకు అండగా ఉంటుందన్నారు. బీద మస్తాన్ రావు పై బోట్ల విషయంలో ఆరోపణలు మానుకోవాలన్నారు. గూడూరు నియోజకవర్గంలో సుమారు 4 కోట్ల రూపాయలు మత్స కారులకు ఇవ్వడం జరిగిందన్నారు. మత్స కారుల సమస్యలపై స్పందించే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. మత్స కారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. టీడీపీకి వస్తున్న ఆదరణ చూసి బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారన్నారు. గత వైసీపీ పాలనలో మత్స్యకారుల అభివృద్ధికి చేసినది ఏమీలేదు అని తెలిపారు. నియోజకవర్గంలో మత్స్యకారుల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచు రామయ్య, వాటంబేడు హరి కుమార్, అబ్దుల్ రహీం, ఏసుపాక పెంచలయ్య, రావూరు సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు లంచ్ బాక్సు వితరణ



గూడూరు రూరల్, ఏఫ్రిల్ 4, ప్రభాతవార్త : గూడూరు మండల పరిధిలోని చెన్నూరులోని మండల ప్రజా పరిషత్ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి సహకారంతో 70 మంది విద్యార్థులకు లంచ్ బాక్స్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా విద్యార్థులు మట్టం శ్రావణి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు సిద్దయ్య, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కోవూరు పంచాయతీ ప్రత్యేక అధికారిగా డిప్యూటీ ఎంపీడీవో

ఏప్రిల్ 4 ప్రభాతవార్త : కోవూరు మేజర్ పంచాయతీ ప్రత్యేక అధికారిగా డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు శనివారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు పంచాయతీకి చెల్లించాల్సిన పనులు సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలన్నారు

మంగుపల్లిలో రామాలయ నిర్మాణానికి భూమి పూజ

అనంతసాగరం, ఏప్రిల్4,ప్రభాతవార్త: మండలంలోని మంగుపల్లి అరుంధతివాడలో ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహాయ, సహకారాలతో మాజీ సర్పంచ్ కత్తి పెంచలయ్య ఆధ్వర్యంలో శనివారం రామాలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. కత్తిపెంచలయ్య మాట్లాడుతూ రామాలయ నిర్మాణ భూమి పూజకు వచ్చిన గ్రామ పెద్దలు అల్లంపాటి పెంచలరెడ్డి, నెల్లూరుజిల్లా పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి మునగపాటి సునీత సుబ్బరాజు , సోమశిల ఎస్ఐ అనూషకి మంగుపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, మండల తెలుగుయువత మాజీ అధ్యక్షుడు చల్లా నర్సారెడ్డి, గుడిగుంట మాజీ సర్పంచ్ నర్సింహారాజు, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు కాసా పెద్దసూరారెడ్డి, మంగుపల్లి గ్రామం, అరుందతీవాడ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అరుంధతివాడలోని రామాలయ నిర్మాణానికి అల్లంపాటి పెంచలరెడ్డి లక్షరూపాయలు విరాళం అందజేశారన్నారు. ఆలయ నిర్మాణానికి సహాయం చేసిన అల్లంపాటి పెంచలరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అరుంధతివాడ ప్రజలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శ్రీవేదగిరి లక్ష్మీ నరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి

–ఈనెల 26నుంచి మే 6 వ తేదీ వరకు వేడుకగా స్వామివారి బ్రహ్మోత్సవాలు

నెల్లూరుఅగ్రికల్చర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : ప్రముఖపుణ్యక్షేత్రమైన శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వేడుకగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని నెల్లూరురూరల్ ఎమ్మెల్యేకోటంరెడ్డి శ్రీధంరెడ్డి సోదరుడు, టీడీపీ నేతకోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కోరారు. శనివారం నెల్లూరురూరల్ మండలం వేదగిరిపై స్వామివారి సన్నిధిలో ఉన్న అతిథి భవనంలో ఈనెల 26 నుంచి మే 6వ తేదీ వరకు నిర్వహించనున బ్రహ్మోత్స వాలపై,నెల్లూరు ఆర్డీవోనాగ సంతోష్ అనూష తో కలిసి అన్నిశాఖల అధికారులతో సమన్వయ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనబ్రహ్మోత్స వాల ఏర్పాట్లపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ వేదగిరిపై విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ బస్సు లనునడపాలని సూచించారు. మంచినీరు, క్యూ లైన్లలో భక్తులు ఇబ్బందులు పడకుండా స్వామివారి దర్శనం సులభంగా అయ్యేలా చూడాలన్నారు. అధికారులు బ్రహ్మోత్స వాల సమయంలో వీఐపీల సేవమాని సామాన్యభక్తులకు ప్రశాంత వాతావరణంలో స్వామివారి దర్శన భాగ్యం కలిగేలా కృషి చేయాలన్నారు. పోలీసు అధికారులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని విజ్ఞప్తిచేశారు. ఉత్స వాల సమయంలో పరిసర ప్రాంత గ్రామాలలో మద్యం దుకాణాలు బెల్టు షాపులు మూయించాలని కోరారు అధికారులు బాధ్యతగా పని చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు. ధర్మకర్తలు ఒక్కొక్కరు ఒక్కొక్క బాధ్యతను తీసుకుని బ్రహ్మోత్స వాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. భక్తుల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాలుఏర్పాటు చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ నిర్వహించే బ్రహ్మోత్స వాలలోఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకో వాలని అధికారులను కోరారు. గతంలో బాబురావు సత్రం సేవ పేరుతో 45 ఎకరాలను తీసుకుని జొన్నవాడ రేవువద్ద కార్యాలయం నిర్మించి దోపిడికిపాల్పడిందని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. వేదగిరి బ్రహ్మోత్స వాలభక్తులకు అన్నదానం మంచినీరు, మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు దొంగ బిల్లులు రాసుకుని అక్రమాలకు పాల్పడ్డారని ఈ విషయాన్ని ఇటీవలే గుర్తించినట్లు తెలిపారు. దారిలో ఉన్న బాబురావు సత్రాన్ని ఒక సారి పరిశీలించమని ఆర్డీవో అనూషను కోరారు. అనంతరం ఆలయ చైర్మన్ ఇందుపూరు అచ్యుత శంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని హామీ ఇచ్చారు. తాగునీరు. పారిశుధ్యం విషయంలో ప్రత్యేకశ్రద్ధతో పనిచేస్తామన్నారు.చలువ పందిళ్ల ఏర్పాటు చేసి ప్రశాంతంగా స్వామివారి దర్శనం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ధర్మకర్తలు, అధికారులు తమకుసహకరించి బ్రహ్మోత్స వాలను విజయ వంతంచేయాలని కోరారు. ఆలయ ఈవోవేమూరి గోపి మాట్లాడుతూ ప్రియతమ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆదేశాల మేరకు బాబురావు సత్రంలో నూ భక్తులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. బ్రహ్మో త్స వాలు విజయవంతంఅయ్యేందుకు అన్నిశాఖల అధికారులు, ఆలయ సిబ్బంది సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నెల్లూరురూరల్ తహసీల్దార్‌కృష్ణ ప్రసాద్, ధర్మకర్తలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

కక్షిదారులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చొరవ

కోవూరు ఏప్రిల్ 4 ప్రభాతవార్త : కోవూరులోని కోర్టు ప్రాంగణంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకా రంతో. ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్. పనులను శనివారం జిల్లా న్యాయమూర్తి జి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్బంగా ఆ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం బార్ అసోసియేషన్ న్యాయవా దులతో చర్చించారు.. ఈ సందర్బంగా. సివిల్ జడ్జి కోర్టు. లో ఉద్యోగులతో మాట్లాడారు. అనంతరం కోర్టు భవనాలను రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి పి చైతన్య బార్ అసోసియేషన్ యూనియన్ నాయకులు న్యాయవాదులు ఉన్నారు

బిఆర్ నాయుడు రాజీనామా చేయాలని కోరూతూ

వైకాపా ప్రత్యేక పూజలు

నెల్లూరు,ఏఫ్రిల్4 ప్రభాతవార్త విద్య : ఎంతో పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్ధానం చైర్మన్ గా ఉంటూ నీచంగా ప్రవర్తించిన బిఆర్ నాయడు తక్షణం ఆయన పదవికి రాజీనామా చేయ్యాలని వైకాపా నేతలు డిమాండ్ చేశారు. తిరుమల తిరుపతి దేవస్ధానం పవిత్రను కాపాడాలి, బిఆర్ నాయుడు రాజీ నామా చేయ్యాలని కోరుతూ వైకాపా ఆధ్వర్యంలో నగరంలోని స్ధానిక మాగుంట లేఅవుట్‌లోని శ్రీ వెంకటేశ్వస్వామి ఆలయంలోప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వరుదు కళ్యాణి, నాయకురాలు కాకాణి పూజితలు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వమించారు.ఎమ్మెల్సీ కళ్యాణి మాట్లాడుతు బిఆర్ నాయుడు టిటిడి చైర్మన్ అయిన నాటి నుండి కొండ మీద అపచారాలు జరుగుతున్నాయని, భక్తుల మనోభావాలుతీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. ఆయన వ్యవహార శైలి అందరికి అర్ధమైందని దుయ్యబట్టారు. దుర్మార్గమైన బిఆర్ నాయుడుకి ముఖ్యమంత్రి చంద్రబాబు చైర్మన్ పదవిని ఇవ్వటం దారునమన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ముఖ్యంమంత్రి పనిచేస్తున్నారా్నరు. బిఆర్ నాయుడును ఆ పదవి నుండి తోలగించాలని వైకాపా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినటైనా లేదన్నారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు బిఆర్ నాయుడువ్యవహార శైలితో ప్రజలందరరూ సిగ్గుపడుతున్నారన్నారు. తిరుమల లడ్డూ విషయంలో తెలుగుదేశం తీరు అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు. వైకాపా హయాంలో ఓఉద్యోగిపై చిన్న ఫిర్యాదువస్తే వెంటనే వారిని విధులనుండి తోలగించటం జరిగిందన్నారు. ఇప్పటికైనా బిఆర్ నాయుడు సిగ్గు తెచ్చుకోకుండా నేనింతేఅనే చందంగా మాట్లాడటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కనీస మద్దతు ధర కల్పించడంలో అధికారులు విఫలం

నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : ప్రస్తుత రబీ సీజన్‌లోకనీస మద్దతు ధర లేక రైతాంగం పూర్తిగా నష్టపోయిందని బీజేపీ నేత మిడతల రమేష్ ఆరోపించారు. శనివారం ఆయన కోవూరు బుచ్చి మండలాలలో రైతులు ఆరబె ట్టుకుంటున్న ధాన్యం రాశుల వద్ద పర్యటించి వారితో మాట్లాడారు. ఈ సందర్బంగా రమేష్ మాట్లాడుతూ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జిల్లాలో పర్యటించి రైతులు నష్టపోకుండా చూస్తామని హామీ ఇచ్చినప్పటికి అధికారులందరిని ఒకచోట చేర్చి సమీక్ష నిర్వహించి ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతంరైతులకు గిట్టుబాటు ధర లేదని మరింతగా ధాన్యం ధరలు దిగిజారిపోయాయని వివరించారు. ప్రస్తుతం 70 శాతం వరి కోతలుపూర్తయ్యాయి. మరో పది రోజుల్లో పూర్తిగా వరి కోతలు ముగియనున్నాయని ఇలాంటి సందర్బంలో కోతలు పూర్తిగా ముగిసిన తర్వాత ధాన్యం ధరలు పెరుగుతాయని రైతులు చెబుతున్నారని చెప్పారు. అధికారుల వైఫల్యం కారణంగానేరైతులు ధాన్యాన్ని నష్టానికి తగనమ్ముకుంటున్నారని తెలిపారు. రాబోయే సీజన్‌లోనైనా ముందస్తుగా రైతాంగానికి మద్దతు ధర కల్పించి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ఘనంగా తూర్పుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

చేజర్ల ఏప్రిల్ 4 ప్రభాతవార్త: చేజర్ల మండలం తూర్పుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రాత్రి వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. విద్యార్థుల కళా ప్రతిభ, ఉపాధ్యాయుల కృషి, గ్రామస్తుల సహకారం కలిసి వేడుకలను మరింత ఆకర్షణీయంగా మార్చాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడున, విద్యే జీవితంలో విజయానికి మూలమని, క్రమశిక్షణతో చదువుకుంటూ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు కూడా మెరుగైన విద్యను అందిస్తున్నాయని, విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వేడుకల్లో భారుంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల నృత్యాలు, నాటికలు, పాటలు ప్రేక్షకులను అలరించాయి. ముఖ్యంగా దేశభక్తి, సామాజిక6 సందేశాలతో కూడిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, కొమ్మి లక్ష్మయ్య నాయుడు అందించిన సహకారంతో పాఠశాలలో మౌలిక సదుపాయాలు మెరుగుపడ్డాయని తెలిపారు. తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, విద్యార్థుల కోసం అవసరమైన ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయడంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రస్తుతం ఈ పాఠశాల కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథి కొమ్మి లక్ష్మయ్య నాయుడును ఉపాధ్యాయ బృందం, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. కాలువా, పుష్పగుచ్ఛాలతో ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

తలారి బాల సుధాకర్ పెళ్లి రోజు సందర్భంగా సన్మానం

నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 4,ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, పీసీసీ మెంబర్ తలారి బాల సుధాకర్ 42వ పెళ్లి రోజు సందర్బంగా పలువురు ఆయన అభిమానులు శాలువాలుకప్పి సత్కరించారు. ఏసీ సుబ్బారెడ్డి వాకింగ్ అసోసియేషన్ మిత్రులు నెల్లూరులో ఆయనను ఘనంగా సన్మానించారు. నిండు నూరేళ్ల అష్టైశ్వర్యాలు, ఆయురా రోగ్యాలతోజీవించాలని ఆకాంక్షించారు.

శ్రీ చెన్నకేశవస్వామి రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

వింజమూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎర్ర బల్లిపాలెంలో వెలసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్స వాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన రథోత్స వ వేడుకల్లో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తన కుమారుడితో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారితీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులు జయజయధ్వానాల మధ్య జరిగిన రథోత్స వంలో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొని రథాన్ని లాగారు.

సాగరంలో శాంతినికేతన్ వార్షికోత్సవ వేడుకలు

అనంతసాగరం, ఏప్రిల్4,ప్రభాతవార్త: మండల కేంద్రమైన అనంతసాగరంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 25సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈసందర్బంగా ముందుగా సరస్వతీదేవికి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ గోలి ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాల రజతోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈపాఠశాలలో సుమారు 1200 మంది 10వ తరగతి విద్యార్థులు పాసయ్యా రని, వారిలో దాదాపు 900మంది ఉన్నత శిఖరాల్లో ఉన్నారన్నారు. ఈ ఘనత అంతా కూడా పాఠశాలదే కాకుండా విద్యార్థులు ఎంతో కష్టపడి చదివే వారన్నారు. డైరెక్టర్ పాపిశెట్టి నర్సింహులు మాట్లాడుతూ 2001లోస్థాపించామని, 25సంవత్సరాలు సుదీర్ఘప్రయాణంలో ఎన్నో తీపి, చేదు జ్ఞాపకాలు ఉన్నాయన్నారు. మన మండల ప్రజలకు తక్కువ ఫీజ్‌తో ఒక పాఠశాల ఏర్పాటు చేయాలనే ఆలోచనతోనే శాంతినికేతన్ ప్రారంభమైందన్నారు. రజతోత్స వ వేడుకలు చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. పాఠశాల ఈ స్థాయిలో ఉందంటే మండల ప్రజలే కారణమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ–2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్లు , ఎస్ఐ సూర్యప్రకాష్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రావణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జై అమరావతి నినాదాలతో ఊటుకూరు మార్మోగింది

విడవలూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి పార్లమెంట్ ఆమోదం లభించిన నేపథ్యంలో విడవలూరు మం డలం ఊటుకూరు గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. గ్రామంలో టిడిపి నాయకులు, కూటమి శ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, స్థానిక శాసన సభ్యులు వేమి రెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. టిడిపి సీనియర్ నాయకుడు బెజవాడ వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ అమరావతి రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర బిందువుగా నిలుస్తుందని, పార్లమెంట్ ఆమోదం రావడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారంతా జై అమరావతి.. జై జై అమరావతి" అంటూ నినాదాలతో గ్రామాన్ని మార్మోగించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, టిడిపి కార్యకర్తలు, యువకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యదర్శిని కలిసిన ఎమ్మెల్సీ

విడవలూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సర్వేపల్లి పరిశీలకుడు వీరి చలపతి రావును వైసీపీ శాసనమండలి సభ్యుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శనివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరు వురు పార్టీకి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై చర్చించారు. అనంతరం చలపతి రావు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిని శాలువాతో సత్కరి ంచారు.

బోగోలు లో రన్ ఫర్ జీసస్



బిట్రగుంట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :మండల కేంద్రం అయిన బోగోలు లో శనివారం మండల క్రైస్తవ సమాఖ్య ఆధ్వర్యంలో క్రీస్తు కొరకు పరుగు కార్యక్రమం నిర్వహించారు. విశ్వనాథరావుపేట పంచాయతీ పెట్రోల్ బంకు ల నుండి బోగోలు అంబేద్కర్ విగ్రహం వరకు చిన్న, పెద్ద తేడా లేకుండా క్రైస్తవ గీతాలతో బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండలం లోని క్రైస్తవ సంఘ కాపరులు పాల్గొ న్నారు.

చేపల చెరువు విషయమై వివాదం

– నిబంధనలకు విరుద్ధంగా చేపలు పడుతున్నారంటూ మత్స్యశాఖ జేడీకి ఫిర్యాదు

దగదర్తి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : దగదర్తి మండలం కేకేగుంట పంచాయతీ పరిధిలోని సన్నపుట్టి చెరువులో చేపలు పట్టే విషయమై వివాదం నెలకొంది. నిబంధనలకు విరుద్ధంగా చేపలు పడుతున్నారంటూ మత్స్యశాఖ జేడీ కి గ్రామస్తులు ఫిర్యాదుల చేయడంతో జేడీ జిల్లా ఎస్పీకి ఫోన్ చేయడంతో పోలీసుల జోక్యంతో చేపల వేట నిలిపివేశారు. అనర్హులైన వారు మత్స్యకార సహకార సంఘాల్లో సభ్యులుగా కొనసాగుతూ నిజమైన నిరుపేదలకు అన్యాయం చేస్తూ వారి పొట్ట కొడుతున్నారని గ్రామస్తులు గత రెండు సంవత్సరాలుగా ఉన్నతాధికారుల చుట్టూ తిరుగుతూ తమ పేర్లను చేర్చారని సహకార సంఘంలో సభ్యులుగా కొనసాగించాలని తిరుగుతున్నామన్నాఉ. ఇటీవల కాలంలో మత్స్యశాఖ సహాయ సంచాలకులు పాత సభ్యులతో సిస్తులు కట్టించుకుని అక్రమంగా చేపలు పట్టేందుకు అనుమతులు పొందారని వారు ఆరోపించారు. సిస్తులు చెల్లించిన తన అనుమతి లేనిదే చెరువులోకి దిగి చేపలు వేట చేసేందుకు వీలు లేదని జేడీ చెబుతున్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. అధికారుల ఆదేశాల మేరకు చేపల వేటను కొనసాగించే ప్రసక్తే లేదని చెరువులోకి దిగిన అడ్డుకుంటామని ఎస్సై జంపాని కుమార్ హెచ్చరించారు. కేకుగుంట టీడీపీ నాయకులు అంబటి రమేష్ మాట్లాడుతూ కేకేగుంట పంచాయతీ పరిధిలో నాలుగు చెరువులు అక్రమంగా దశాబ్దాల తరబడి చేపల వేట కొనసాగిస్తున్నారని దీని అడ్డుకునేందుకు సంవత్సరాల తరబడి తాము పోరాటం కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. మత్స్యశాఖ వారు ఇప్పటికే పరీక్షలు నిర్వహించి సభ్యులుగా చేర్చుకునేందుకు 26 మంది అర్హులుగా చేర్చినట్లు వారిని త్వరలోనే సభ్యులుగా చేరుతున్నట్లు కానీ సంఘంలోని పాత సభ్యులు దీనిని అడ్డుకొని అరాచకాలు సృష్టిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు.

ప్రత్యేక అధికారికి బొల్లినేని సన్మానం

అనంతసాగరం, ఏప్రిల్4,ప్రభాతవార్త: మండలంలోని దేవరాయపల్లి బిట్-2 కచేరి దేవరాయపల్లి గ్రామ పంచియతీని పంచాయతీ ప్రత్యేకాధికారి ఐసిడిఎస్ ప్రాజెక్ట్అధికారిణి ఎం.పద్మావతి శనివారం సందర్శించారు. ఆమెను గ్రామ టిడిపి నాయ కులు బొల్లినేని ప్రభాకర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆమెమాట్లాడుతూ గ్రామ పంచాయతీలో సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలు, నాయకులు సహకరించాలని ఆమె కోరారు. అనంతసాగరం చెరువు ఉపాధ్యక్షుడు కరివేటి తిరుపతి , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మర్రిపాడు కెజిబివి స్కూల్లో వంద రోజుల టిబి అవగాహనా కార్యక్రమం

మర్రిపాడు, ఏప్రిల్4,ప్రభాతవార్త: మండల కేంద్రమైన మర్రిపాడులోని కెజిబివి స్కూల్లో శనివారం వంద రోజుల టిబి అవగాహనా కార్యక్రమాన్ని మర్రి పాడు పిహెచ్సి వైద్యులు డాక్టర్ ఎ.గోపినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ గోపినాథ్ విద్యార్థులకు టిబి గురించి వివరించారు. స్కూల్ ప్రిన్స్పాల్ సి.హెచ్. లక్ష్మీదేవి, అధ్యాపకులు, ఫారా మ్రసిస్టు ఎఆర్యుఎల్, టిబి సూపర్వైజర్లు వెంకటేశ్వర్లు, ఎస్టిఎల్ఎస్ సుధా కర్, ఎస్టిఎస్ మురళి, ఆశాకా ర్యకర్తలు , విద్యార్థులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ

ఆత్మకూరు, ఏప్రిల్4,ప్రభాతవార్త: ఆత్మకూరు సమీపంలో శనివారం ఆగి ఉన్న లారీని మరో లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో లారీ డైవర్కు గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు నెల్లూరు – ముంబాయి జాతీయ రహదారిపై ఆత్మకూరు సమీపంలో ఓ లారీ పంచర్ కావడంతో రోడ్డుపై నిలిపి ఉండగా కర్నూలు నుండి తిరుపతికి ధాన్యపు లోడుతో వెళుతున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ధాన్యపు లారీ డ్రైవర్కు గాయాలయ్యాయి. డ్రైవర్ స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు.ప్రమాద ప్రాంతాన్ని ఆత్మకూరు ఎస్ఐ జిలానీ పరిశీలించి వివరాలు నమోదు చేశారు.

మన చేతుల్లోనే జనగణన ..!

కోట,ఏప్రిల్4 ప్రభాతవార్త : దేశ వ్యాప్తంగా జనగణనకు కేంద్ర ప్రభుత్వం సిద్దమైంది. ఇప్పటి వరకు ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి వివరాలు నమోదు చేసుకునేవారు. ఆసమయంలో ఇంటి వద్ద ఉండకపోతే ఇబ్బందులు పడాల్సి వచ్చేది. పనులు అన్ని మానుకొని అధికారులు వచ్చే సమయానికి ఇళ్ల వద్ద అందుబాటులో ఉండి వివరాలు చెప్పాలి వచ్చేది. .ఈ ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ఈసారి డిజిటల్ పంథాలో గణనకు శ్రీకారం చుట్టింది. దీంతో పాటు ఎవరికి వారు ఆన్లైన్లో వివరాలు నమోదు చేసుకనే అవకాశం కల్పిస్తోంది.ముందుగా స్వచ్చందగా వివరాలు నమోదుకే అవకాశం కల్పిస్తోంది. ఈ నెల 16 నుంచి 30 వరకు ఇందుకు అవకాశం ఉంది. పౌరులు ఎవరైనా వెబ్ సైట్లో సీడాక్ అభివృద్ధి చేసిన మొబైల్ యాప్లో నమోదు చేసుకోచ్చును. ఈ యాప్ 16 భాషల్లో అందుబాటులో ఉంది. ఇంటి యజమాని పేరు,చరవాణి నంబరు, ఈమెయిల్ ఐడీ, నమోదు చేసిన వెంటనే ఓటీపీ వస్తుంది. దాన్ని ఎంటర్ చేసిన తర్వాత 33 ప్రశ్నలతో ప్రశ్నావళి వస్తుంది. ఇంటి యజమాని కులం లేదా తెగ లేకపోతే ఆదర్స్ సైతం ఉంది. వివరాలు నమోదు చేసి సబ్మిట్ చేసిన తరువాత హెచ్ అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల ఐడీ వస్తుంది. ఎన్యుమరేటర్లు ఇంటి వద్దకు వచ్చినప్పుడు ఈ ఐడీ చెబితే సరిపోతుంది. స్వయంగా నమోదు చేసిన వివరాల్లో తప్పులంటే ఆసమయంలో సరిదిద్దుకోవచ్చును. ఈ స్వీయ గణనలో అందరూ భాగస్వాములైతే జన గణన ప్రక్రియ వేగవంతం అవుతుందని ఎంపిడివో ఆర్. దిలీప్ కుమూర్ ప్రభాతవార్తకు చెప్పారు.

వేసవిలో దొంగలతో జాగ్రత్త

కోట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : వేసవికాలంలో దొంగలు ఇళ్లలో చొరబడి దొంగతనాలకు పాల్పడుతుంటారని, గూడూరు రూరల్ సర్కిల్ పరిధిలోని ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని గూడూరు రూరల్ సీఐ కిషోర్బాబు సూచించారు. శనివారం 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ఊళ్లకు వెళ్లే సమయంలో ఇంటికి తాళం వేయాల్సి వస్తే పలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వేసవిలో పట్టణాలు, గ్రామా ల్లో చాలామంది ఇళ్లకు తాళం వేసి ఆరుబయట డాబాలపై నిద్రిస్తుంటారని తెలిపారు.ఇదే అదనుగా దొంగలు బంగారం, నగదు, సెల్ఫోన్లు ఎత్తుకెళతారని తెలిపారు. ఇంటి తాళాలు పగులగొట్టి దోచేస్తారని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటంతో పాటు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. పోలీసులు రాత్రివేళ ముమ్మరంగా గస్తీ నిర్వహిస్తారని తెలిపారు. సమాచారం ఇస్తే.ఊళ్లకు వెళ్లే సమాచారాన్ని పోలీసులకు ఇవ్వాలి. మీరు వచ్చే వరకు పోలీసులు పర్యవేక్షి స్తుంటారని తెలిపారు. అపరిచితులకు ఇంటి వివరాలు చెప్పకూడదని తెలిపారు. శుభకార్యాలు, తీర్థయా త్రలకు వెళ్లే సమయంలో ఆభరణాలు, నగదు ఇంట్లో ఉంచకుండా లాకర్లో భద్రపరచుకోవాలని తెలియ జేశారు. సామాజిక మాధ్యమాల్లో విహార యాత్రల వివరాలు పోస్ట్ చేయకూడదన్నారు. ఆరుబయట నిద్రించే సమయంలో ఒంటిపై ఆభరణాలు, ఇతర వస్తువులు ఉంచుకోరాదన్నారు. ప్రతి ఒక్కరు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. దొంగతనాలు జరిగితే సులభంగా నేరస్తులను పట్టుకునేందుకు సిసి కెమెరాలు ఉపయోగపడతాయన్నారు.

తహసిల్దార్ చే హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్ తనిఖీ

బిట్రగుంట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : బోగోలు మండలం కప్పరాల తిప్పలోని స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్ ని మండల తహశీల్దారు శ్రీనివా సుల రెడ్డి శనివారం, తనిఖీ చేశారు. రైస్ మిల్లుల నుండి గోడౌన్ కి వస్తున్న సిఎ ఆర్ బియ్యం దిగుమ తిని వేగంగా పూర్తి చేయాలని గోడౌన్ మేనేజర్ వ సూచించడం జరిగింది సిఎంఆర్ ధాన్యం నిల్వకు సంబంధించి తీసుకుంటున్న చర్యల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోడౌన్ మేనేజర్ రమణయ్య, క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

బి.చెర్లోపల్లి ప్రాథమిక పాఠశాలలో బడి పిలుస్తోంది కార్యక్రమం

పొదలకూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : మండలంలోని బి.చెర్లోపల్లి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బడి పిలు స్తోంది కార్యక్రమంను ఉపాధ్యాయులు నిర్వహించారు. ముందుగా గ్రామంలో బడి పిలు స్తోంది ర్యాలీ నిర్వహించి నినాదాలు ద్వారా ప్రభుత్వ పాంశాలలో విద్యార్థులను చేర్పిం చాలని చెప్పారు ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలు, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను పాఠశాలలో చేర్పించుటకు వారి ఇళ్లకు వెళ్లి వారి తల్లిదం డ్రులతో మాట్లాడారు. ఇంగ్లీష్ మాధ్యమం లో బోధన, పాఠాలు అర్థమయ్యే రీతిలో సాంకేతిక విజ్ఞానంతో కూడిన బోధన, చిన్నతనము నుండే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా సాధన, ఉచిత విద్యతోపాటు ,యూనిఫారం, పుస్తకాలు, బూట్లు, మధ్యాహ్న భోజనం, అమ్మబడి, అందమైన తరగతి గదులు, ఒత్తిడి లేని విద్యను అందించడం, ఆటపాటలతో విద్యను అందించడం, జరుగుతుందని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సుధాకరరావు, అంగనవాడి టీచర్ పెంచలమ్మ విద్యా కమిటీ చైర్మన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చెన్నారెడ్డిపల్లిలో మేలుజాతి లేగ దూడల ప్రదర్శన

పొదలకూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : మండలం చెన్నారెడ్డిపల్లి గ్రామం పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం క్రింద మేలుజాతి లేగదూడల ప్రదర్శన, అందాల పోటీలు నిర్వహించారు. లేగ దూడలకు అందాల పోటీలు నిర్వహించి, జాతి లక్షణాలను విశ్లేషించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. మొదటి బహుమతి కోడూరు నారాయణరెడ్డి రెండవ బహుమతిని నీలం మనోహర్ రెడ్డి, మూడవ బహుమతిని మూలిపిచ్చిరెడ్డి పొందారు. 47 మంది రైతులు పాల్గొనగా ప్రోత్సాహక బహుమతులు, బలవర్ధక మందులు, ఖనిజ లవణ మిశ్రమం పంపిణీ చేయడం జరిగింది. రైతులకు పాడి ప్రధాన జీవనాధారంగా మారిందని, రైతులు మేలు జాతి పశుసంపదను వృద్ధి చేసుకుని పాడి పరిశ్రమ ద్వారా స్థిరమైన ఆదాయం పొందాలని పశు సంవర్ధక శాఖ, ఇడిఎల్డిఎ డా. శ్రీనివాసులు తెలిపారు. వేసవిలో తీవ్రమైన ఎండల వల్ల పాడి పశువులు, గొర్రెలు, మేకలు అధిక వేడి తాపానికి గురై ఉత్పాదక శక్తి కోల్పోవడమేకాక మరణాలు సంభవించే ప్రమాదమున్నందున ఎండాకాలంలో పశువుల సంరక్షణకు రైతులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సీజనల్ పశువ్యాధుల పట్ల పాడి రైతులు, సన్న జీవల పెంపకందారులు అప్రమత్తతో ఉండాలని పొధలకురు సహాయ సంచాలకులు డా. కె.అరుణ తెలిపారు. మేలు జాతి పెయ్య దూడల ఉత్పత్తితో పాల దిగుబడి పెంచేందుకు ప్రభుత్వం సబ్సిడీపై రూ.150కి అందిస్తున్న పెయ్య దూడల కృత్రిమ గర్భధారణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పిఎసిఎస్ చైర్మన్ మస్తాన్ బాబు, వి. సుబ్బారెడ్డి, టి.డి.పి నాయకులు కె.పెంచలనారాయణరెడ్డి, పొదలకూరు సహాయ సంచాలకులు డా. కె అరుణ, పశువైద్య అధికారులు డా. పి.రాధిక, డా. శివతేజారెడ్డి, డా సిరిషా, జె.వి.ఓ కృష్ణయ్య, పశువైద్య సిబ్బంది, పాడి రైతులు, స్థానిక ప్రతినిధులు, పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము - విడవలూరు

విడవలూరు మండలం, - SPSR నెల్లూరు జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.02/2026 తేది: 04.04.2026

టెండర్ ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, విడవలూరు మండలం, విడవలూరు గ్రామ పంచాయితీకి 2026-2027 సం॥నకు అనగా తే: 01-04-2026 నుండి 31-03-2027 వరకు కాంట్రాక్టు పద్ధతి పై పని చేయుటకు ఈ దిగువ షెడ్యూలు నందు తెలిపిన సిబ్బందిని సరఫరా చేయుటకు సీల్డు టెండరు కోరబడుచున్నవి. టెండర్లులో పాల్గొనదలచినవారు తే: 15.04.2026ది మధ్యాహ్నం 3.00 గంటల లోపు షెడ్యూలు లో చూపిన దరావత్తులు చెల్లించి సీల్డు టెండర్లు దాఖలు చేయవచ్చును. స్వీకరించబడిన సీల్డు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం: 04.00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరువబడును. ఇతర పూర్తి వివరములకు గ్రామ పంచాయితీ కార్యాలయ పని వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	టెండర్ వివరములు	ధరావత్తు
1	2026-2027 సం॥నకు వీధి విద్యుత్ దీపాలు విడిభాగాలు	రూ.500
2	2026-2027 సం॥నకు PWS స్కీము విడిభాగాలు దఫాలు వారీగా సరఫరా చేయుట	రూ.500
3	2026-2027 సం॥నకు ఎల్ ఎఫ్ ఫారాలు స్టేషనరీ రిజిస్టర్లు సరఫరా చేయుట	రూ.500
4	2026-2027 సం॥నకు ప్రజా ఆరోగ్యము మరియు పారిశుధ్య వస్తువులు సామాగ్రి పనిముట్లు	రూ.500
5	2026-2027 సం॥నకు PWS మోటర్లు పంపుసెట్లు, స్టార్టర్లు మరియు ఇతర రిపేర్లు మరియు రివైనింగ్ చేయుట	రూ.500
6	2026-2027 సం॥నకు గ్రామపంచాయితీలో సేవలు అందించడానికి సిబ్బంది సరఫరా చేయుట కొరకు, ట్రాక్టర్ డ్రైవరు-1, పిడబ్ల్యూఎస్ ఆపరేటర్లు-14, వీధులు సైడ్ కాలువలు శుభ్రపరచుట కొరకు-9, మొత్తం 24 మంది	రూ.500

గమనిక : షరతులు వర్తించును. పై టెండర్లు ఆమోదము తెలుపుటకు లేదా రద్దు పరచుటకు గాని తుది నిర్ణయము పంచాయితీవారిది. టెండరు తేది శెలవు దినము ప్రకటించినయడల మరుసటి కార్యాలయము పని వేళలయందు స్వీకరించబడును. విధి నిర్వహణలో ఏదేని ప్రమాదములు జరిగిన యడల పంచాయతీ వారు భాద్యులుకారు, ఎటువంటి నష్ట పరిహారము చెల్లించబడదు.

సం/- పంచాయితీ స్పెషల్ ఆఫీసర్

విడవలూరు గ్రామ పంచాయితీ, SPSR నెల్లూరు జిల్లా

కోనలో శ్రీవారి అన్నదానానికి రూ. 50 వేలు విరాళం

పెంచలకోన(రాపూరు),ఏప్రిల్04 ప్రభాతార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారి నిత్య అన్నదానానికి శనివారం స్వామి వారి భక్తులు రూ. 50 వేల విరాళాన్ని ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డికి అందజేశారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు చల్లా వీధికి చెందిన కీ.శే గుండాల శేషా రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమార్తెలు నీరజ, పద్మజ, అల్లుళ్ళు జానార్ధన్ రెడ్డి, రామ్మోహన రెడ్డి, ఈ విరాళాన్ని అందజేసినట్లు దేవస్థానం ఉప కమీషనర్ శ్రీనివాసుల రెడ్డి తెలియజేశారు. స్వామి వారి అన్నదానానికి విరాళం అందజేసిన దాతలకు స్వామి వారి ప్రత్యేక దర్శనం ఆలయ మర్యాదలతో చేశారు.

హరికృష్ణ ట్రావెల్స్ బస్సు సీజ్

కావలి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : ఇటీవల మార్కాపురం వద్ద హరిక్రిష్ణ ట్రావెల్స్ బస్సు దగ్దమై సజీవదహనానికి గురైన సందర్భంగా కావలి డివిజన్లో కావలి రవాణాశాఖ అధికారులు ప్రైవేటు ట్రావెల్ బస్సులపై తనిఖీలు చేప ట్టడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా కలిగిరి వద్ద హరిక్రిష్ణ ట్రావెల్స్ బస్సు పర్మిట్ వైలేషన్ కారణంగా బస్సును సీజ్ చేసి కావలి ఆర్టీసి డిపోకు తరలించడం జరిగింది.

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

కావలి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత స్థాయికి ఎదగాలని లీగల్ ఎయిడ్ మెంబర్, న్యాయవాది ఐ.సాయప్రసాద్ తెలిపారు. కావలి రూరల్ మండలం సర్వాయపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కావలి మండల న్యాయం సేవాధికారిక సంస్థ చైర్మెన్ ఎ.గీతావాణి ఆదేశాల మేరకు శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సాయిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయినుంచి విలువలు, క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత శుభ్రతను పాటించాలని తెలిపారు. ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకొని వచ్చి సమాజ శ్రేయస్సు కొరకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లోక్అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెవి.రత్నం, విజయలక్ష్మి,నాగలక్ష్మి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

30 మంది నిరుపేదలకు చీరలు, అన్నదానం

కావలి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : నెల్లూరు పట్టణ నివాసులు కీశే.కె.సోమరాజు 26వ వర్ధంతి సందర్భంగా నెల్లూరులో ఉంటున్న పెద్ద కుమారుడు కె.శ్రీనివాసరావు మనవుడు కె.సాయి చైతన్య ఢిల్లీలో నివాసం ఉంటున్న రెండవ కుమారుడు కె.కనకారావు, కోడలు విజయలక్ష్మిల సహ కారంతో తుపాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యా లయంలో 30మంది పేదలకు అన్నదానం, చీరలు దానం చేశారు. ఈ సందర్భంగా టీం సేవియర్స్ అధ్యక్షులు ఎన్.ప్రణీత్ మట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ద్వారా చేస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకొని తాము కూడా సేవలు అందిస్తూ ఉన్నామని తెలిపారు. పేదలకు చీరలు అందజేసి అన్న దానం చేసిన దాతలు శ్రీనివాసరావు, కనకారావు, సాయి చైతన్యలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణీత్, మవ్య, సాయి స్వాతి, ప్రియాంకలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ప్రసాద్రావు, జాఫర్ఖాన్, అజిత్బాబు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర పాల్గొన్నారు.

బీఆర్ నాయుడును వెంటనే బర్తరఫ్ చేయాలి

వింజమూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థాన చైర్మన్గా ఉన్న బీఆర్ నాయుడును వెంటనే బర్తరఫ్ చేయాలని ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ సమన్వ యకర్త మేకపాటి రాజగోపాల్రెడ్డి డిమాండ్ చేశారు. శనివాం వైసీపీ మండల కన్వీనర్ రేవునూరి శ్రీనివాస్రెడ్డి ఆధ్వర్యంలో వింజమూరులోని తిరుమల నగర్ నందు వేంచేసి యున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ బయట ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులకు అతి పవిత్రమైన దేవాలయంగా తిరుమల నిలిచిందని అలాంటి దేవాలయ చైర్మన్గా బీఆర్ నాయుడు చేసిన అసాంఘిక పనులు తిరుమల పవిత్రతను అపవిత్రం చేసినట్లు అయిందన్నారు. అలాంటి వ్యక్తి పవిత్ర ఆలయాలకు చైర్మన్గా తగడని తెలిపారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆయన కార్యక్రమాలు ఉన్నాయని ఆయనను వెంటనే బర్తరఫ్ చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విషయంపై ఎందుకు మౌనం వహించాడో అర్థం కావడం లేదన్నారు. బర్తరఫ్ చేసినట్లయితే నిజంగా తప్పు చేశాడని తెలుస్తుంది అనే ఉద్దేశంతో ఉన్నాడో ఏమో తెలియదు కానీ అలాంటి వ్యక్తిని పవిత్రమైన పదవిలో ఉంచడంసరైన చర్య కాదన్నారు. ఏది ఏమైనా తిరుమల పవిత్రతను కాపాడాలని ముఖ్యమంత్రి ఉద్దేశం ఉంటే వెంటనే పదవి నుంచి తొలగించాలనిడిమాండ్ చేశారు. దేవుని యందు భక్తి గౌరవం లేని వ్యక్తులు ఇలాంటి డ్యాన్సులు చేస్తారని తెలిపారు. చంద్రబాబునాయుడు ఇటీవల వింజమూరు పర్యటనలో అనేక ప్రకటనలు చేశారని అన్ని అబద్ధపు మాటలే మాట్లాడతారన్నారు. అదే జగన్మోహన్రెడ్డి పార్టీ రహితంగా ప్రతిఒక్కరిని అభివృద్ధి చేసే దిశగా కృషి చేసిన వ్యక్తి అని, అలాంటి వ్యక్తిని కాదని నియోజకవర్గ ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని తెలుగుదేశం పార్టీ నాయకులు వైసీపీ వారిని కొట్టి వారిపైనే కేసులు పెట్టే పరిస్థితి ఏర్పడిందని ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి ఎప్పుడు చూడలేదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కూనం సుధాకర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గూడపు శేఖర్రెడ్డి, వింజమూరు జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లాల కొండారెడ్డి,జిల్లా అధికా ప్రతినిధి యిర్మియా,నియోజక వర్గంలోని మండలాల కన్వీనర్లు చింతరెడ్డి, సుబ్బారెడ్డి రాజగోపాల్రెడ్డి, దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, కలిగిరి జడ్పీటీసీ సభ్యులు పాలూరుమాల్యాద్రి రెడ్డి, మద్దూరు చిన్ని కృష్ణారెడ్డి, మద్దూరిలక్ష్మీ ప్రసాద్రెడ్డి,మదన్మోహ న్రెడ్డి ,జలదంకి జడ్పీటీసీ శివలీల, మాజీ సర్పంచ్ ఇందిరా జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ సెక్రటరీ రావి ప్రసాద్, వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ రాష్ట్ర పంచాయతీ రాజ్ సెక్రటరీ రఘురాం రెడ్డి,పల్లాల ప్రసాద్రెడ్డి,జిల్లా పబ్లిసిటింగ్ వింగ్ అధ్యక్షుడు అంకినపల్లి నరసింహారెడ్డి, ఇత మండలాల నాయకులు క్యాకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సౌత్ ఆములూరులో సరస్వతి పూజ - వార్షికోత్సవ వేడుకలు

తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార : మండలంలోని సౌత్ ఆములూరు మోడల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం సరస్వతి దేవి పూజతో పాటు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్న ఈ కార్యక్రమం భక్తి, ఉత్సాహ వాతావరణంలో జరిగింది. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావ రణాన్ని తలపించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ ఉపసర్పంచ్ చావా సుధారాణి మాట్లాడుతూ చదువు తల్లి సరస్వతి దేవి ఆశీస్సులతో ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదివి ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. వర ప్రసాదరావు మాట్లాడుతూ సోమవారం నుంచి ప్రారంభమయ్యే ఎస్ఏ2 పరీక్షలను విద్యార్థులు సమర్థవంతంగా రాయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు షేక్ అహ్మద్ బాషా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న గ్రామ పెద్దలు, దాతలు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. తరువాత నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమాల్లో విద్యార్థుల నృత్యాలు, సాంస్క ృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలో పాఠశాల వైస్ చైర్మన్, ఉపాధ్యాయులు కె. వసంతలక్ష్మి, కె. హెప్సీ విద్యుల్లత, కె. సునీత, కమ్యూనిటీ మొబిలైజర్ షేక్ సాదియా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయ వంతంగా ముగిసింది.

కోవెరపాలెంలో మౌలిక సదుపాయాల కొరత

తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండలంలోని కోవెరపాలెం గ్రామంలో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉన్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణారెడ్డి పాలెం నుండి కోవెరపాలెం వెళ్లే రహదారి దారుణ స్థితికి చేరుకోవడంతో రాకపోకలు కష్టంగా మారాయి. వర్షాకాలంలో పరిస్థితి మరింత విష మంగా మారు తుందని, గ్రామానికి వెళ్లడం కూడా కష్టసా ధ్యమవుతుందని స్థానికులు చెబుతున్నారు. గ్రామంలోని పంచాయతీ భవనం, అంగన్వాడి భవనాలు శిధిలావస్థకు చేరుకోవడంతో చిన్నారుల విద్యకు ఆటంకం కలుగుతోంది. వర్షాలు పడితే పిల్లలు చదువుకునే పరిస్థితి లేకుండా పోతుందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా గ్రామంలో పంచాయతీ కార్యాలయం లేకపోవడంతో ప్రతి చిన్న పనికైనా పాపిరెడ్డి పాలెంలోని సచివాలయానికి వెళ్లాల్సి వస్తుం దని గ్రామస్తులు తెలిపారు. ఈ నేపథ్యంలో సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందించి గ్రామానికి పంచాయతీ కార్యా లయం, అంగన్వాడి భవనం, సిసి రోడ్, సైడ్ కాలువలు వంటి మౌలి క సదుపాయాల కోసం నిధులు కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రభుత్వం ఏర్పడి సుమారుగా రెండేళ్లు పూర్తవుతున్నప్పటికీ తమ గ్రామానికి ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి నిధులు రాలేదని, వెంటనే చర్యలు తీసుకుని గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బిఆర్ నాయుడు టిటిడి చైర్మన్ పదవికి రాజీనామా చేయాలి

పొదలకూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : బిఆర్ నాయుడు టిటిడి చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేసారు. శనివారం పొదలకూరు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు, మహిళలు, వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాజీ మంత్రి కాకాణి మాట్లాడుతూ కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయ పాలక మండలి చైర్మన్గా బి.ఆర్. నాయుడును నియమించడం, కొనసాగించడం, బాధాకరమన్నారు. బి.ఆర్. నాయుడు మహిళల పట్ల ప్రవర్తించిన తీరు, ఆయనపై ఉన్న ఆరోపణలు అత్యంత దుర్మార్గమైనవని, పవిత్ర పుణ్యక్షేత్రానికి సంబంధించి నిర్ణయాలు తీసుకునే అత్యున్నత పదవిలో ఇలాంటి వ్యక్తిని కూర్చోబెట్టడం గర్హనీయమన్నారు. భక్తుల మనోభావాల కంటే తనకు మీడియా మద్దతు ముఖ్యం అనే ధోరణిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్నాడని, బి.ఆర్. నాయుడు ఏం చేసినా, ప్రజలు ఏమనుకున్నా సరే.. టీవీ5 మీడియా సహకారం కోసం ఆయనను ఛైర్మన్గా కొనసాగిస్తున్నాడన్నారు. బి.ఆర్. నాయుడుకి ఎటువంటి నైతిక విలువలు లేవు, ఆయన బెదిరింపు ధోరణి, బ్లాక్ మెయిలింగ్ విధానాలు అందరికీ తెలిసినవే అని తెలిపారు. బి.ఆర్ నాయుడు అరాచకాలపై గతంలోనే ఒక మహిళ, ముఖ్యమంత్రికి మొరపెట్టుకున్నా, ఆయన అనైతిక పనుల గురించి లేఖ రాసినప్పటికీ, చంద్రబాబు కనీసం విచారణ కూడా చేయకుండా టిటిడి చైర్మన్ పదవిని కట్టబెట్టాడని అన్నారు. చంద్రబాబు న్యాయా, అన్యాయాలు, నిజా నిజాలు తెలుసుకోకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే బిఆర్ నాయుడుని నియమించాడని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దేవుడన్నా, భక్తులన్నా భయం, భక్తి రెండూ లేవు అని ఎద్దేవ చేసారు. భక్తి ఉంటే, బి.ఆర్ నాయుడు వంటి వ్యక్తిని నియమించేవాడు కాదని నియామకం తర్వాత ఆయనపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో వెంటనే తొలగించేవారన్నారు. శ్రీరామనవమి వంటి పవిత్ర కార్యక్రమాల్లో కూడా బి.ఆర్.నాయుడు వంటి వ్యక్తులను చంద్రబాబు పక్కన కూర్చోబెట్టుకోవడం ద్వారా సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఒంటిమిట్ట రామాలయ పూజల సమయంలోనూ, చంద్రబాబు మనవడి పుట్టినరోజు వేడుకల్లోనూ బి.ఆర్.నాయుడు పక్కనే ఉండటం గమనిస్తే, భగవంతుడి కంటే వ్యక్తిగత విధేయతకే చంద్రబాబు ప్రాముఖ్యత ఇస్తున్నాడని స్పష్టమవుతోందన్నారు. వేయి కాళ్ళ మండపం కూల్చివేత నుండి దేవాలయాలు, విగ్రహాల ధ్వంసం వరకు చంద్రబాబు హయాంలోనే జరిగాయని ఆరోపించారు. బి.ఆర్. నాయుడును వెంటనే పదవి నుండి తొలగించాలి, లేనిపక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మహిళల సాధికారతకు వైఎస్ఆర్సిపి కట్టుబాటు

తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కళ్యాణి నెల్లూరు పర్యటన సందర్భంగా శనివారం నిర్వహించిన సదస్సు ఉత్సాహవంతమైన వాతావరణంలో సాగింది. రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత సమన్వ యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లాలోని మహిళా నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా హాజరయ్యారు. సాధికారత, ప్రజా ప్రతినిధి త్వంలో భాగస్వామ్యం పెంపు, సంక్షేమ పథకాల లబ్ధిని గ్రామాల దాకా చేరవేయడం వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ఈ వేడుకలో తోటపల్లి గూడూరు ఎంపీపీ ఉప్పల స్వర్ణలత పాల్గొని మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఐక్యతతో ముం దుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆమె కళ్యాణిని మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సమావేశం ద్వారా మహిళల్లో నూతన ఉత్తేజం కలగడంతో పాటు నాయ కత్వంపై విశ్వాసం మరింత బలపడింది.

కన్నుల పండువగా శ్రీ చెన్నకేశవుని రధోత్సవం

- రథాన్ని లాగేందుకు భక్తుల పోటీలు

వింజమూరు, ఏప్రిల్ 4 , ప్రభాతవార్త వింజమూరు ఎర్రబెల్లిపాలెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా 7వ రోజు శనివారం రథోత్సవం నేత్ర పర్వంగా జరిగింది. కళ్యాణ అనంతరం స్వామివారు దేవేరులు గ్రామోత్సవంలో పాల్గొని ఆలయానికి చేరుకున్నాఉ. మునగాల వెంకటరత్నం చెట్టి జ్ఞాపకార్థం చెక్క సత్యనారాయణ కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. స్వామి వారి రథోత్సవానికి అవసరమైన పూజా సామాగ్రిని బాణ సంచా పేలుళ్ల మంగళ వాయిద్యాలు భాజా భజంత్రీల మధ్య ఆలయానికి చేర్చారు. ఉభయ దాతలు అందజేసిన పూజా సామాగ్రితో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు జరిపించి సుగంధ పరిమళ పుష్ప మాలల చేత సర్వాంగ సుందరంగా అలంకరించి స్వామివారిని దేవేరులను రథంపై అధిష్టంపచేశారు. రథాన్ని రంగరంగుల పుష్పాలతో సుందరంగా అలంకరించి మామిడి తోరణాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రథం తిరిగే ప్రధాన రహదారి ఎండ వేడిమికి భక్తులు తట్టుకునే విధంగా ఆలయ నిర్వాహకులు వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని తోలించారు. వేలాది మందిభక్తులు స్వామివారి రథోత్సవాన్ని తిలకించేందుకు తరలివచ్చారు. రథాన్ని లాగేందుకు యువత పోటీలు పడ్డారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరై స్వామివారి రథాన్ని లాగారు. స్వామివారి రథం ఎర్రబల్లి పాలెం కొత్తూరు నడిమూరు పాత బస్టాండ్ సెంటర్ మీదుగా పాతూరుకు వెళ్లింది. భక్తులు తమ వెంట తెచ్చిన కొబ్బరికాయలను గుమ్మడి కాయలను ప్రధాన రహదారిపైనే కొట్టి స్వామివారికి మొక్కులు సమర్పించారు. స్వామివాఇని కనులారా దర్శించి పునీతులయ్యారు. భక్తుల సౌకర్యార్థం పలు స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ, పళ్ళ రసాలు భోజనం అందజేసి భక్తులకు సౌకర్యాలు కల్పించారు. పాతూరు నుండి స్వామివారు తిరిగి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బండి శాంతయ్య, ఆలయ ధర్మకర్తలు గణపం వెంకట రమణారెడ్డి, గణపం సుదర్శన్ రెడ్డిలు పర్యవేక్షించారు. రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కావలి డీఎస్పీ పి.శ్రీధర్ కలిగిరి సీఐ వెంకట నారాయణ, ఉదయగిరి సీఐ వెంకట్రావు, స్థానిక ఎస్సై వీర ప్రతాప్ సీతారాంపురం, దుత్తలూరు వరికుంటపాడు కలిగిరి కొండాపురం మండలాల ఎస్సైలు ఆల శ్రీనివాసులు, ఆదిలక్ష్మి, రఘునాథరెడ్డి, ఉమా శంకర్ మాల్యాద్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోటలో ఉత్సాహంగా జీసస్ ఫర్ రన్

కోట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త కష్ట సుఖాలను సమపాళ్లలో స్వీకరిస్తేనే లోకమంతా శాంతి స్థాపించాలన్నదే ఏసుప్రభువు మార్గమని తెలుగు దేశం పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్అన్నారు. శని వారం వాకాడు చర్చి కమిటీ ఆధ్వర్యంలో వాకాడు నుంచి కోట పురవీధుల్లో జీసస్ ఫర్ రన్ కార్యక్రమాన్ని అట్ట హాసంగానిర్వహించారు. ఈ సందర్భంగా కోట లో జరిగిన ర్యాలీలో జలీల్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో జలీల్ అహ్మద్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, శాంతి, కరుణ అనే మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని కోరారు. తాను పదేళ్లుగా జీసస్ ఫర్ రన్ కార్యక్రమంలో పాల్గొంటున్నానని తెలిపారు. అయితే వందలాది మందిని ఒకే చోటుకు చేర్చి ర్యాలీ చేయించడం గొప్ప విషయమన్నారు. అందరూ కలిసికట్టుగా సోదరభావంతో ఉండాలని సూచించారు. ఆది వారం ఈస్టర్ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ర్యాలీలో కోట,వాకాడు, చిట్టమూరు మం డలాల పాస్టర్లుదినకర్‌బాబు, నవాబాబు, తిరుమలశెట్టి కోటేశ్వరరావు, నౌషాద్, షంషుద్దిన్, మధు యాదవ్, దారా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్లో అభివృద్ధి దూసుకెళ్తోంది

- కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త నెల్లూరు రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా నియమితులైన స్పెషల్ ఆఫీసర్లతో జరిగిన సమావేశం కీలకంగా మారింది. మండల పరిషత్ అధ్య క్షుడు బూడిద విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరి ధర్‌రెడ్డి పాల్గొని పలు అంశాలపై చర్చిం చారు. గ్రామాల అభివృద్ధి, పరిపాలనలో సమన్వయం వంటి అంశాలపై అధికారులకు మార్గదర్శనం చేశారు.

ఇదే సందర్భంగా సర్పంచుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో గత ఐదు సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు విశిష్ట సేవలు అందించిన సర్పంచులను ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో కూడా ప్రజల కోసం పనిచేయాలని సూచించారు.

కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళులా సమానంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. గ్రామాలలో ఎక్కడా ఘర్షణలు లేకుండా ప్రజలు కలిసికట్టుగా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సహ కారంతో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సారథ్యంలో నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరుగు తోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ, ఎండిఓ, డిటి, ఈఓపిఆర్డి, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోలగట్ల వద్ద ఆర్టీసీ బస్సుబోల్తా

పలువురుకి గాయాలు- సకాలంలో స్పందించిన పోలీసులు

సంగం ఏప్రిల్ 4 ప్రభాతవార్త సంగం మండలంలోని ముంబాయి రహదారిలో శనివారం వేకోజామున ఆర్టీసి బస్సు బోల్తా పడింది. ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి అదుపు తప్పి బోల్తా పడింది. అనంతపురం నుండి నెల్లూరు వైపు వస్తున్న ఆర్టీసి బస్సుకు ప్రమాదం జరిగింది. ఈ బస్సులో 22 మంది ప్రయాణికులున్నారు. ఇద్దరికి మాత్రమే స్వల్ప గాయాలు అయ్యాయి. పెద్ద ప్రమాదం తప్పడంతో అధికారులు అందరు ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ రాజేష్ సంఘటనాకి స్థలానికి చేరుకున్నారు. అలాగే ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్, ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇనెస్పక్టర్ రాములు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బస్సు లారీని తప్పించ బోయినప్పుడు ఎదురుగా వేప చెట్టు వుండడంతో చాలా మేలు జరిగిందని లేదంటే చాలా ప్రాణ నష్టం జరిగి ఉండేదని క్షతగాత్రులు తెలిపారు. వెంటనే పోలీసులు క్రైన్ సహాయంతో బోల్తా పడ్డ ఆర్టీసి బస్సును తీయించారు. ఈ సంఘటనలో ఇద్దరికి మాత్రమే గాయాలు అయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సర్పంచ్‌లపై ప్రసన్న కుమార్‌రెడ్డి విమర్శలు దారుణం

- రూరల్ అధ్యక్షులు బెజవాడ జగదీష్

బుచ్చి ఏప్రిల్ 4 ప్రభాతవార్త వైసిపి సర్పంచ్‌లను సన్మానించిన కార్యక్రమంలో కొం తమంది పార్టీ మారిని సర్పంచ్‌లనుద్దేశించి పార్టీ మారరని ఆయన తీవ్రంగా విమర్శలు చే యడం హాస్యస్పదంగా ఉందని టిడిపి రూరల్ అధ్యక్షులు బెజవాడ జగదీష్ విమర్శించారు. దామరమడుగులో అర్జున్‌రెడ్డి ప్రజావేదికలో జ రిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు పార్టీలు మారే విషయం ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. 2009లో టిడిపి నుండి గెలిచి వైసిపి లోకి వెళ్ళిన ప్రసన్నకుమార్‌రెడ్డికి ఆవిషయం గుర్తుకు రాలేదా అని అన్నారు. వైసిపి పాలన సర్వం అవినీతి మయమని విమర్శించారు. చికెన్ వ్యర్థాలు, రియల్ మాఫీయు, గ్రావిల్ మాఫీయా ఉండేదని ప్రస్తుతం అవి ఏమి లేవని నిజాయితీగా ప్రజా పాలన సాగుతుందని అన్నారు. ప్రసన్నకుమార్‌రెడ్డి ఇటువంటి ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. బుచ్చిరెడ్డిపాళెం రూరల్ అధ్యక్షులు బెజవాడ జగదీష్, దామరమడుగు టిడిపి పార్టీ అధ్యక్షులు కోర్నా శేషుకుమార్, మట్టిపల్లి చంద్రమోహన్, ఒజిలి బాస్కర్, భరత్, మౌళి, గోళ్ళ సుమంత్, చింత సుకుమార్, సాయితేజ, సాయి జయంత్,కదరు చంద్రారెడ్డి, అన్నాబత్తిన మురళీ, గౌస్‌బాషా పాల్గొన్నారు.

సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకి ఆహ్వానం

కోట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త కోట మండలం గూడలి గ్రామంలో శ్రీ కామాక్షిదేవి సమేత శ్రీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌ను గూడలి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లెముల్లు వెంకటకృష్ణారెడ్డి, ఆలయ ఈఓ పెంచల వరప్రసాద్‌లు ఆహ్వానించారు. శనివారం గూడూరులో ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆయనను బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానం పలికారు. ఆ మేరకు ఆహ్వానపత్రం అందజేశారు. ఆ నేపథ్యంలో ఎమ్మెల్యేను వెంకటకృష్ణారెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కల్యాణం రోజు రావాలని కోరారు. ఎమ్మెల్యే సునీల్‌కుమార్ తాను భక్తుల కోరిక మేరకు బ్రహ్మోత్సవాలకు హాజరవుతానని చెప్పారని వెంకటకృష్ణారెడ్డి తెలిపారు.

ఎంపీడీవోకు ఘన సన్మానం

కొడవలూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయానికి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. టిడిపి నేతలు శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కోవూరు వెంకీ, పంది శ్రీనివాసులు, షేక్ జిలాని బాషా, నక్క రమణయ్య, ఉట్టూరు శ్రీనివాస్ యాదవ్, శశి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమ్యూనిటీ హాలు తనిఖీ చేసిన కమిషనర్

నెల్లూరు కార్పోరేషన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ.నందన్ నగర పర్యటనలో భాగంగా స్థానిక 37వ డివిజన్ క్రాంతినగర్ ప్రాంతంలో శని వారం పర్యటించారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలసి నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాలును పరిశీలించారు. నిర్మాణ పనులన్నీ నిర్దేశించిన సమయంలోగా నాణ్యత త పూర్తి చేయాలని సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాలును ప్రజలందరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారిగా తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి బాధ్యతల స్వీకారం

కొడవలూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : గ్రామ పంచా యతీ సర్పంచుల పదవీకాలం ముగియడంతో జిల్లా అధికా రులు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో, మండలంలోని నార్త్ రాజుపాలెం గ్రామ నికి ప్రత్యేక అధికారిగా తహసిల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకున్న ఆమె, అధికారికంగా బాధ్యతలు చేపట్టి రికార్డులను పరిశీలించారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో సమావేశమై గ్రామ అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యంగా ఉండకూడదని, ప్రజలకు అవసరమైన సేవలు సమయానికి అందేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిం చాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి విజయ్, విఆర్ఓ మల్లికార్జున్, సిబ్బంది, పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిపై అధికారుల దృష్టి అవసరం: ఎంపీడీవో సుబ్బారావు

కొడవలూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : మండల కేంద్రం ,గ్రామాల అభివృద్ధికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఎంపీడీవో వెంకట సుబ్బారావు సూచించారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మా ట్లాడారు. గ్రామ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ప్రతి అధికారికి బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది ఎంపీడీవోను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి నసీమా, వీఆర్వో ఆర్. శ్రీనివాసులు, డిజిటల్ అసిస్టెంట్ కిషోర్, వెల్ఫేర్ అసిస్టెంట్ మావు జన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరీష్, దీనమ్మ, గ్రామ సర్వేయర్ స్వప్న, బాబురావు, పూజిత, సుభాషిని, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారికి ఘన సన్మానం: టిడిపి నేతలు

కొడవలూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : మండలం నార్త్ రాజుపాలెం గ్రామపంచా యతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా నియమితులైన మండల తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డిని తెలుగుదేశం పార్టీ నాయ కులు శాలువాతో సన్మానించి అభినందిం చారు. ఈ సందర్భంగా నాయకుడు బండి కిరణ్ కుమార్ మాట్లాడుతూ చిన్న వయ సులోనే బాధ్యతాయు తమైన పదవిలో ఉండి ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలం దిస్తున్న స్ఫూర్తి రెడ్డి నిజాయితీ గల అధికారిగా మంచి పేరు సంపాదించారని కొనియాడారు. పేద, ధనిక తేడా లేకుండా ప్రతి సమ స్యను తన కర్తవ్యంగా తీసుకుని తక్షణం పరిష్కరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి, మండల కార్యదర్శి మయూరి సిద్ధార్థ, మాజీ ఉపసర్పంచ్ పాటూరు రమేష్, బీసీ నాయకుడు నాసిన ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి విజయ్, వీఆర్వో మల్లికార్జున పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసరుకు అభినందనలు

కొడవలూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా సర్పం చుల పదవీకాలం ఏప్రిల్ 2తో ముగియ డంతో, నార్త్ రాజుపాలెం గ్రా మపంచాయతీకి స్పెషల్ ఆఫీసర్గా బాధ్యతలు స్వీకరించిన స్థానిక మండల తహశీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి ని తువ్వర ప్రవీణ్ కుమార్ తహశీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిసి అభినందించారు. ఆమెకు శాలువాతో సన్మానించి సత్కరించా రు. అనంతరం ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామాభి వృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

దేవాలయంలో పూజ నిర్వహించిన వైసీపీ నేతలు

కోవూరు ఏప్రిల్ 4 ప్రభాతవార్త. తిరుమల పవిత్రతను అపవిత్రం చేస్తున్న టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ను వెంటనే తొలగించాలని తక్షణమే కొత్త వారిని నియమించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీర చలపతిరావు డిమాండ్ చేశారు స్థానిక పోతిరెడ్డి పాలెం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం తిరుమల పవిత్రతను కాపాడాలంటూ వైసిపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఈ మంత్రి ప్రసన్న కుమార్ రెడ్డి సూచనలతో ప్రత్యేక పూజలు చేపట్టారు ఈ సందర్భంగా. ఏపీ ఎల్ డి ఏ చైర్మన్ విజయ్ కుమార్. కోవూరు పరిశీలకులు కొండూరు అనిల్ బాబు.మాట్లాడుతూ తిరుమల పవిత్రతను కూటమి ప్రభుత్వం పూర్తిగా కలుషితం చేస్తుందన్నారు తిరుమల పంచాయత్ ను కాపాడేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తూనే ఉంటుందన్నారు చైర్మన్ పదవికి కళంకితం చేస్తున్న బిఆర్ నాయుడును వెంటనే తొలగించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. వారికి ఈ పదవిలో ఉండే అర్హత కూడా లేదన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆ భగవంతుడు మంచి మనసు కలిగించి వెంటనే బిఆర్ నాయుడు ఆ పదవినుంచి తొలగించాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు కళంకిత కార్యక్రమాలు చేస్తున్న చైర్మన్ ను వెంటనే తొలగించాలని లేని పక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున నిరసనలు పెద్ద ఎత్తున చేస్తామన్నారు ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను పూర్తి స్థాయిలో ఈ చైర్మన్ దెబ్బ తీశారని అటువంటి వ్యక్తి ఆ పదవిలో ఉండేందుకు అనర్హుడు అన్నారు ఎంతోమంది చైర్మన్గా టీటీడీలో పనిచేసిన ఎవ్వరు ఇటువంటి కళంకిత కార్యక్రమాలను చేపట్టలేదు అన్నారు ఇప్పటికైన ముఖ్యమంత్రి స్పందించాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అనుప రెడ్డి జిల్లా రైతు సంఘం నేత నరసింహారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున రెడ్డి యాక్టివ్ కార్యదర్శి సుబ్బారెడ్డి పార్టీ నేతలు ఉదయభాస్కర్ ప్రసాద్ మల్లికార్జున జడ్పిటిసి సభ్యురాలు శ్రీలత లక్ష్మీ ్మ కుమారి శేషగిరిరావు గయాజ్ పెద్ద సంఖ్యలు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

జడ్జిగా నియమితులైన సత్య ధనూషాను సత్కరించిన తటపర్తి

కావలి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : కావలి బృందావనం హౌసింగ్ కాలనీకి చెందిన దరిశి శ్యాం ప్రసాద్, వనజ దంపతుల కుమార్తె దరిశి వెంకట సత్య ధనుష న్యాయవ్యవస్థలో ఏపి జూనియర్ సివిల్‌జడ్జిగా ఎంపికైన సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అడ్మినిస్ట్రేటీవ్ కార్యదర్శి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి తటపర్తి రమేష్ ఆధ్వర్యంలో సత్య ధనుషను శాలవాలతో ఘనంగా సత్కరించి శ్రీవెంకటేశ్వరస్వామి ప్రతిభను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె కఠోర శ్రమ, పట్టుదల, అంకితభావం, తల్లిదండ్రుల ప్రత్సాహంతన ప్రతిభకు నిదర్శనం అన్నారు. నీతి నిజాయితీతో న్యాయంగా ప్రజలకు సేవ చేస్తూ ఉన్నత శిఖరాలను ఆదిరోహించాలని కోరారు. పట్టణ ఆర్యవైశ్యలకు మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిందనుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మండల అర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.

క్రీడాకారిణి రామసుబ్బమ్మకు ఆత్మీయ సత్కారం

కావలి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : కావలి పట్టణానికి చెందిన వెటర్నర్ రన్నర్, పరుగులు బొమ్మ మానికల రామ సుబ్బమ్మకు డాక్టర్ ప్రభాకర్‌నాయుడు ప్రజావైద్యశాలలో శనివారం స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమ జరిగింది. ఈకార్యక్రమానికి ప్రజా వైద్యులు, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ ఎన్.ప్రభాకర్‌నాయుడు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని శాలువాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం ప్రభాకర్‌నాయుడు, స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు బాషాలు మాట్లాడుతూ మానికల రామసుబ్బమ్మ కాలనీలో ఒక నిరుపేద గిరిజన కుటుంబలో జన్మించి కూలిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఆమెకు షార్టుపుట్, పరుగుపందెం, జావెలింగ్‌త్రో నందు మక్కువతో స్వయం శక్తితో 80సంవత్సరాలు వృద్ధాప్యంలు కూడా నిరాశ, నిస్పృహకు లోను కాకుండా మంచి ఆశయంతో ఇప్పటి వరకు 32బంగారు, 14 సిల్వర్, 3 కాంస్యపతకాలు మొత్తం 49 పతకాలు సాధించి ఎన్నోప్రశంసలు అందుకొంది. కావలి కీర్తి జాతీయ, అంతర్జాతీయ, స్థాయికి చేరుకోవడం అభినందనీయం అన్నారు. రామసుబ్బమ్మ మాట్లాడుతూ త్వరలో ఇతర దేశాల్లో జరగబోయే పోటీలలో పాల్గొనాలనే నా ఆకాంక్షను మంత్రి నారాలోకేష్‌బాబు దృష్టికి తీసుకెళ్ళి పాల్గొంటానని తెలిపారు. బిజెపి రాష్ట్ర నాయకులు కంచెర్ల మురళీక్రిష్ణ నాయుడు, బ్లెస్‌హోమ్ నిర్వాహకులు రాయపాటి దిలీప్‌కుమార్, లోక్‌సత్తా ఎం.మాలకొండరెడ్డి, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు పాల్గొన్నారు.

రాజధాని అమరావతికి చట్టబద్ధత రావటం పట్ల డైరీ ఉద్యోగుల హర్షం

నెల్లూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త-విద్య రాష్ట్రరాజధాని అమరావతికి చట్టబద్ధత రావటం పట్ల విజయాడెయిరీ ఉద్యోగులు హర్షం వ్యక్తంచేశారు. శనివారం నగరంలోని స్థానిక వెంకటేశ్వరపురం విజయాడైరీలో డైరీ చైర్మన్ ఆర్‌వి.ప్రసాద్‌నాయుడు, ఎండి పిసి.కృష్ణమోహన్, డెయిరీ సిబ్బంది,పాల ఉత్పత్తిదారులు, రైతుల ఆధ్వర్యంలో రాజధాని చట్టబద్ధతపై సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా వారు అందరూ జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆర్‌వి.ప్రసాద్‌చౌదరి మాట్లాడుతు రాష్ట్ర రాజధాని అమరావతికి చట్ట బద్ధత కల్పించేదుకు కృషిచేసిన రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలకు దన్యవాదాలు తెలిపారు.అలాగే కేంద్రంలో బిల్లుకు మద్దతు తెలిపిన కేంద్ర ప్రభుత్వానికి, మంత్రులకు , ఎంపీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనుభవం, దూరదృష్టి గల నాయకుడు చంద్రబాబు సారథ్యంలో అమరావతి త్వరలోనే దేశంలో అగ్రగామిగా అభివృద్ధి చెందనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరీ ఉద్యోగులు, పాల ఉత్తత్తి దారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కిషోర్స్‌రత్నంలో అలరించిన వైజ్ఞానిక ప్రదర్శన

నెల్లూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త-విద్య శనివారం నగరంలోని స్థానిక సరస్వతి నగర్‌లోని డాక్టర్ కిషోర్స్‌రత్నం పాంశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన అందరిని విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జిల్లా సైన్స్ మ్యూజియం ఇన్‌చార్జ్ ఎన్.శివారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇటువంటి కార్యక్రమాల నిర్వహణతో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ బహిర్గత మౌతుందన్నారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని, నూతంగా ఆలోచించే విధానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఎంతో ఖర్చుతో కూడుకన్న ఇలాంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న డాక్టర్ కిషోర్స్ రత్నం విద్యాసంస్థల నిర్వాహకులు అభినందనీయులని కొనియాడారు. కాగా సైన్స్ ప్రాజెక్టు నమూనాలను పోస్టర్ ప్రదర్శన, ఇన్నోవేషన్, పరిశోధనాత్మక, తదితర నాలుగు విభాగాలుగా విభజించి ప్రదర్శించారు. సుమారు 150కి పైగా నమూనాలను విద్యార్థులు ప్రదర్శించా అందులో వేస్ట్‌వాటర్ ప్యూరిఫికేషన్, హైడ్రాలిక్ బ్రిడ్జ్, హోమో దయాలసిస్, రోబోటిక్ మెడల్ ,హైడ్రో ఫోలిక్స్, ఏరో ఫోలిక్స్ తదితర నమూనాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల జిఎం రామూర్తి నాయుడు, జూనియర్ మేనేజర్ అజయ్‌సింగ్, ఏఓ తుహిన, ప్రిన్సిపాల్ మణిమాల, సిబ్బందిజ్యోతి, ప్రపూర్ణ, అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం

కొడవలూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానిక శాసనసభ్యుల ఆదేశాల మేరకు ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి త్వరితగతిన పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికా రులపై ఉందన్నారు. అదేవిధంగా స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వ యం చేసుకొని పరిపాలనను సమర్థవంతంగా నిర్వహించాలని ప్రత్యేక అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో ప్రాథమిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో తహశీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.